

**3**

**వీధి కుక్కలకు**
**ఏదో వైరస్ సోకింది**


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -19 ఆదివారం 16 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01


Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Disirc ts


## కెసిఆర్ హయాంలో
# తీరని అన్యాయం

**ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలిస్తే తప్పేంటి?**

- మార్చురీలో ఉందనడంలో తప్పేముంది
- స్ట్రేచర్ గురించిమాట్లాడిన దానికి కట్టుబడి ఉన్నా
- కెసిఆర్ అసెంబ్లీకివచ్చినప్పుడే కృష్ణా జలాలపై చర్చ
- గవర్నర్ ప్రసంగం లేకుండానేబడ్జెట్ పెట్టిన ఘనత మీది
- 32సార్లు కాదు..300సార్లు ఢిల్లీకి వెళ్తా
- హస్తిన వెళ్లిఉత్త చేతులతో రాలేదు..ఎన్నో సాధించుకొచ్చా
- కమీషన్లుతీసుకొని హైదరాబాద్‌ను సర్వనాశనం చేశారు
- అసెంబ్లీలో కెసిఆర్, బిఆర్ఎస్‌పై నిప్పులు చెరిగిన ముఖ్యమంత్రి

2లో.



## జాతీయ విద్యావిధానం హిందీని
# బలవంతంగా రుద్దలేదు

**అలాంటప్పుడు దానిని వ్యతిరేకించడం సరికాదు**
ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ వెల్లడి

- సోషల్ మీడియాలో
- స్పందించిన జనసేనాని
- ప్రజలను తప్పుదోవ
- పట్టిస్తున్నారని విమర్శలు

**అమరావతిమార్చి15(జర్నలిస్ట్ వార్త):** జాతీయ, సాంస్కృతిక సమైక్యతను సాధించడంలో భాషను బలవంతంగా రుద్దడం లేదా గుడ్డిగా వ్యతిరేకించడం రెండూ సహాయపడవని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తాను హిందీ భాషకు వ్యతిరేకం కాదని, దానిని తప్పనిసరి చేయడాన్నే వ్యతిరేకించానన్నారు.

మిగతాది 2లో...





## సోషల్ మీడియాలో హద్దు మీరితే
# ఉప్పుపాతరేస్తాం

- జర్నలిస్టుల ముసుగులో మమ్మల్ని,
- మా ఆడబిడ్డలను అవమానిస్తే క్షమించే ప్రసక్తే లేదు..
- ఆ భాష వింటుంటేరక్తం మరుగుతోంది
- జర్నలిస్టు అనే పదానికి అర్థం ఏమిటో
- పాత్రికేయ సంఘాలే చెప్పాలి
- ఎవరు జర్నలిస్టులో ఓ జాబితాఇవ్వండి
- హద్దు మీరితే క్రిమినల్ చర్యలు తప్పవు
- అసెంబ్లీ వేదికగా రేవంత్‌రెడ్డి హెచ్చరిక

2లో.

# కృష్ణా జలాల పాపం కాంగ్రెస్‌దే

- వాళ్ల నిర్లక్షం వల్లే నీటి పంపకాల్లో అన్యాయం
- తెలంగాణకు 299 టిఎంసిలు తాత్కాలికకేటాయింపే
- అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్‌కుమార్
- పచ్చి అబద్ధాలు వల్లె వేశారు
- సెక్షన్ 3 ద్వారా 573 టిఎంసిలు సాధించిందికెసిఆరే
- మీడియాతో బిఆర్ఎస్ అగ్రనేతహరీశ్‌రావు చిట్‌చాట్

**హైదరాబాద్ మార్చి15(జర్నలిస్ట్ వార్త):** మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని మాజీ మంత్రి హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్ల క్ష్యం వల్ల 299 టిఎంసిల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టిఎంసిల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. మిగతాది 2లో...



## రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా మండలిలో
# బిఆర్ఎస్ వాకౌట్

- 15నెల్లో రెండుసార్లు హాజరు
- 57లక్షల జీతం మాత్రం జమ
- కెసిఆర్ గైర్హాజరుపై రేవంత్ మండిపాటు
- సభకు వచ్చి చర్చల్లో పాల్గొనాలని సూచన



2లో.

## డీలిమిటేషన్‌పై
# దుష్ప్రచారం

- దక్షిణాదిలో సీట్లు తగ్గుతాయనివిపక్షాల తప్పుడు ప్రచారం
- 2009నాటి కాంగ్రెస్ విధానాలేఇంకా కొనసాగుతున్నాయి
- బలవంతంగా హిందీని ఎక్కడారుద్దడం లేదు
- ఆధునీకరించినబేగంపేట రైల్వేస్టేషన్ త్వరలోజాతికి అంకితం:
- కేంద్రమంత్రికిషన్‌రెడ్డి వెల్లడి

డీలిమిటేషన్ చేస్తే సీట్లు తగ్గుతాయనేది ప్రతిపక్షాల దుష్ప్రచారం మాత్రమే అని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



2లో.

## పాక్ సహా 41 దేశాలపై
# ట్రావెల్ బ్యాన్...?



- ట్రంప్ మరో సంచలన నిర్ణయం...
- రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ దూకుడు
- దేశాలపై సుంకాలు, పలు కఠిన నిర్ణయాలతో దూసుకెళుతున్న అధ్యక్షుడు
- ట్రంప్ పరిశీలనలో 41 దేశాల పౌరులపై ప్రయాణ ఆంక్షలు విధించే అంశం

**మార్చి15(జర్నలిస్ట్ వార్త):** రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. తన, మన అనే బేధాలు లేకుండా దేశాలపై సుంకాలు విధించడం, పలు కఠిన నిర్ణయాలతో దూసుకెళుతున్నారు. ఈ క్రమంలో తాజాగా మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. పాకిస్థాన్, భూటాన్ సహా 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే మిగతాది 2లో...

# 64 మంది మావోయిస్టుల లొంగుబాటు

**లక్ష్మీదేవిపల్లి:మార్చి15(జర్నలిస్ట్ వార్త):** నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 64 మంది సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట లొం గిపోయారని ఐజి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మం డల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ%ొ% జిల్లా పోలీసులు, 81 బెటాలియన్, 141 బెటాలియన్, సిఆర్‌పిఎఫ్ అధికారులు, ఆదివాసీ ప్రజల అభివృ ద్ధి.సంక్షేమం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమా లు, ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆ క ర్షితులై లొంగిపోయారన్నారు. లొంగిపోయిన మావోయి స్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తు న్న సౌకర్యాల గురించి తెలుసుకొని నక్సలిజాన్ని విడిచిపె ట్టి ఇకపై తాము కూడా




కుటుంబ సభ్యులతో కలి సి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించు కున్నారన్నారు.
ఎసిఎం 1, పార్టీ మెంబర్లు 10 మంది, ఆర్‌పిసి కమిటీ మెంబర్లు 9 మంది, ఆర్‌పిసి మిలీషియా సభ్యులు 19 మంది, ఆర్‌పిసి డక్షక్ సభ్యులు 11 మంది, ఆర్‌పిసి సిఎన్ఎం 6, ఆర్‌పిసి జిఆర్‌డి సభ్యులు 8 మంది లొంగిపోయిన వారిలో ఉన్నారని వివరించారు. గడిచిన రెండున్నర నెలల కాలంలో వీరితో కలిపి 122 మంది నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారని తెలిపారు. లొంగిపోయిన అనంతరం వారికి చెందాల్సిన ప్రతిఫలాలను కూడా తక్షణమే అందేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే పార్టీ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా కానీ లేక స్వయంగా కానీ, తమ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లలో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద కానీ సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్‌పి రోహిత్‌రాజు, భద్రాచలం ఎఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్, సిఆర్‌పిఎఫ్ అధికారి రితేష్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీలో పల్లా వర్సెస్ భట్టి



5లో.

# కృష్ణా జలాల పాపం కాంగ్రెస్‌దే

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్లు సిఎంగా ఉన్న కెసిఆర్ చావును సిఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీ డియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కెసిఆర్ చావు కోరుకోవడం తప్పు అని, అందుకే అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని అన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టిఎంసిల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్ రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఇఎన్‌సి అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పిజెఆర్ కొట్లాడారని, ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపించారు.

తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని, తాము 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఎపి సిఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారని, కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కెసిఆర్ అని హరీష్‌రావు గుర్తుచేశారు. 573 టిఎంసిల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది తామేనని చెప్పారు. ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది.. త్యాగ చరిత్ర బిఆర్‌ఎస్‌ది అని ఉద్ఘాటించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బిఆర్‌ఎస్ అని పేర్కొన్నారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం అని, కృష్ణా నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కెసిఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇవ్వగలిగామని తెలిపారు. హుజూర్‌నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీష్‌రావు పేర్కొన్నారు.

# జాతీయ విద్యావిధానం హిందీని బలవంతంగా రుద్దలేదు

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ విద్యా విధానం-2020లో హిందీని తప్పనిసరి చేయనప్పుడు, బలవంతంగా రుద్దుతున్నారంటూ అసత్య కథనాలు వ్యాప్తి చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని ఆయన విమర్శించారు. "జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం, విద్యార్థులకు ఒక విదేశీ భాష, తమ మాతృభాషతో సహా రెండు భారతీయ భాషలను నేర్చుకునే అవకాశం ఉంది.

హిందీ నేర్చుకోవడానికి ఇష్టం లేనివారు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలి, మెయిటీ, నేపాలీ, సంతాలీ, ఉర్దూ లేదా ఇతర భారతీయ భాషలను ఎంచుకోవచ్చు. బహుళ భాషా విధానం విద్యార్థులకు ఎంపిక చేసుకునే స్వేచ్ఛను ఇవ్వడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశ గొప్ప భాషా వైవిధ్యాన్ని పరిరక్షించడానికి రూపొందించారు. రాజకీయ ఎజెండాల కోసం ఈ విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, నేను వైఖరిని మార్చుకున్నానని చెప్పడం కేవలం అవగాహన లేమిని ప్రతిబింబిస్తుంది. భాషా స్వేచ్ఛ, ప్రతి భారతీయుడికి విద్యా స్వేచ్ఛ అనే సూత్రానికి జనసేన పార్టీ కట్టుబడి ఉంటుంది" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## పాక్ సహా 41 దేశాలపై ట్రావెల్‌బ్యాన్...?

(మొదటి పేజీ తరువాయి)

అంశాన్ని ట్రంప్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ 41 దేశాలకు చెందిన పౌరులు యూఎస్ లో అడుగు పెట్టకుండా ప్రయాణ ఆంక్షలు జారీ చేయనున్నారని సమాచారం. ప్రయాణ ఆంక్షలు విధించాలనుకుంటున్న 41 దేశాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు తెలుస్తోంది. మొదటి గ్రూపులో 10 దేశాలు ఉండగా... ఈ దేశాల పౌరులకు వీసాల జారీని పూర్తిగా నిలిపివేయనున్నారట. ఈ గ్రూపులో ఆఫ్ఘనిస్థాన్, ఉత్తరకొరియా, క్యూబా, ఇరాన్, సిరియా తదితర దేశాలు ఉన్నాయి. ఇక రెండో గ్రూపులో ఇరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ దేశాలు ఉన్నాయి. వీటిపై పాక్షిక ఆంక్షలను అమలు చేయనున్నారని సమాచారం. ఈ దేశాల వారికి పర్యాటక, విద్యార్థి వీసాలతో పాటు ఇతర వలస వీసాలను జారీ చేయకూడదని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే, వీటికి కొన్ని మినహాయింపులు ఉండే అవకాశాలున్నాయి. అలాగే మూడో గ్రూపులో పాకిస్థాన్, భూటాన్, మయన్మార్‌తో సహా మొత్తం 26 దేశాలు ఉన్నట్లు సమాచారం. ఈ దేశాలు 60 రోజుల్లోపు తమ లోపాలను పరిష్కరించడానికి ప్రయత్నాలు చేయకపోతే ఆయా దేశాల పౌరులకు యూఎస్ వీసా జారీని పాక్షికంగా నిలిపివేయడాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ జాబితాలో మార్పులు ఉండవచ్చని, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ఇంకా దీనిని ఆమోదించాల్సి ఉందని సమాచారం.

# డీలిమిటేషన్‌పై దుష్ప్రచారం

**హైదరాబాద్:మార్చి15(జర్నలిస్ట్ వార్త):** పునర్విభజనకు సంబంధించి 2009లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని వెల్లడించా రు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై కొత్త విధానమే రాలేదని స్పష్టత ఇ చ్చారు. శనివారం రైల్వే ఎంజీ అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి కిషన్ రెడ్డి బేగంపేట్ రైల్వే స్టేషన్ అభివృదిధ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ త్రిభాషా పాలసీ అనేది కొత్తదేమీ కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటీ నుంచి ఈ విధానం కొనసాగుతుందని తెలిపారు. నచ్చిన భాషలో చదువుకోవచ్చునని, దేశంలో ఎక్కడా హిందీ భాషను బలవంతంగా రుద్దడం లేదని వివరించారు. తమిళనాడులో త్రిభాషా వివాదం రగులుకోవడం, రాష్ట్ర బడ్జెట్ లోగో నుంచి రూపాయి చిహ్నాన్ని స్టాలిన్ ప్రభుత్వం తొలగించిన అంశం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిన నేపథ్యంలో కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతర దేశాల్లో కూడా మాతృభాషలోనే మాట్లాడుతారని అన్నారు. డీఎంకే ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని, దేశంలో నూతన విద్యా విధానం వచ్చాక మాతృభాషకు ప్రోత్సాహం ఇచ్చామని వివరించారు. అయితే తమిళనాడులో ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున ప్రజలను రెచ్చ కొట్టి అధికారం చేపట్టడం కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగున్నర సంవత్సరాలలో తమిళ భాష అభివృద్ధికి స్టాలిన్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలోని అన్ని ప్రాంతీయ భాషల్లోని సినిమాలు దేశ వ్యాప్తంగా మంచి ఫలితాలు అందిస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనపై కొత్త నియమాలు రాలేదని, ఇంకా జనగణన జరగలేదని తెలిపారు. ఈ అంశంపై ఏబిసిడిలు తెలియని సీఎం రేవంత్ యుద్ధం చేసామని అంటున్నారని ఎద్దేవా చేశారు. దక్షిణ భారత ప్రజలు చైతన్యవంతులై అక్షరాస్యత పెరిగిందని, మీ పిచ్చి మాటలు నమ్మరని అన్నారు. రాజకీయ దురుద్దేశంతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే నమ్మరని కిషన్ రెడ్డి తెలిపారు.

శాసనసభలో అనుసరించాల్సిన వ్యూహాలపై బిజెపి ఎంఎల్ఎలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎంఎల్ఎలతో కిషన్‌రెడ్డి శనివారం సమావేశమయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా గళమెత్తాలని సూచించారు. సభలో మాట్లాడే సమయంలో ఉపయోగించే భాష విషయంలో నిబంధనలకు విరుద్ధంగా కాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. మాట్లాడాలనుకునే అంశాన్ని ముందుగానే నిర్ణయించుకొని ఎవరు ఏ అంశంపై మాట్లాడాలో ప్రణాళిక చేసుకొని అసెంబ్లీలో మాట్లాడే విధంగా సన్నద్ధం కావాలని కిషన్ రెడ్డి సూచించారు.

**పూర్తికావస్తున్న బేగంపేట రైల్వే స్టేషన్ ఆధునీకరణ**

ఆమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా చేపట్టిన బేగంపేట్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు 90 శాతం పూర్తయ్యాయని, త్వరలోనే జాతికి అంకితం చేయనున్నామని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన బేగంపేట రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా కొనసాగుతున్న మొదటి దశ ఆధునీకరణ పనులను పరిశీలించారు. కేంద్ర మంత్రితో పాటు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, కింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్, ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు. కొత్త స్టేషన్ భవనం, ముఖద్వారం, ప్లాట్‌ఫామ్ ఉపరితల ఎత్తు పెంపు , 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు, లిఫ్టులు, బుకింగ్ కౌంటర్లు, సైనేజీలు, వెయిటింగ్ హాల్ తదితర పనులు పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లో మీడియాను ఉద్దేశించి కిషన్ రెడ్డి ప్రసంగించారు.

తెలంగాణ రాష్ట్రంలో రైళ్ల అభివృద్ధి భారీ స్థాయిలో రూపాంతరం చెందుతోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. దశలవారీగా రూ.38 కోట్ల వ్యయంతో విమానాశ్రయ ప్రమాణాలకు సమానంగా స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. నూతన బేగంపేట అమృత్ స్టేషన్‌ను పూర్తిగా మహిళా సిబ్బందితో నిర్వహిస్తారని ఆయన అన్నారు. 2025%-%.26 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రానికి రైల్వే బడ్జెట్‌లో రూ. 5,337 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. విద్యుదీకరణ, కొత్త లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్ మొదలైన వాటితో సహా రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.39,300 కోట్ల పెట్టుబడి పెడుతున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రైల్వే నెట్‌వర్క్ ఇప్పుడు 100 శాతం విద్యుదీకరణ జరిగిందని కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో సికింద్రాబాద్‌లో 'కవచ్' పరిశోధన సంస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దేశీయంగా అభివృద్ధి చేసిన కవచ్ టెక్నాలజీని దేశ వ్యాప్తంగా విస్తరిస్తామని ఆయన పేర్కొన్నారు.

# సోషల్ మీడియాలో హద్దు మీరితే ఉప్పుపాతరేస్తాం

## అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరిక

**హైదరాబాద్:మార్చి15(జర్నలిస్ట్ వార్త):** సోషల్ మీడియాలో హద్దు మీరుతున్న వారిని బట్టలూడదీసి రోడ్లమీద తిప్పిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరిచారు. జర్నలిస్టు రేవతి అరెస్టు విషయంలో బిఆర్‌ఎస్ వైఖరిపై సిఎం మండిపడ్డారు. అసెంబ్లీలో శనివారం ముఖ్యమంత్రి మాట్లాడుతూ కొందరు పెయిడ్ ఆర్టిస్టులను తెచ్చి పార్టీ ఆఫీసులోనే పెట్టి వీడియోలు రికార్డు చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్టు పెడితే వాటిపై పోలీసుల కేసు పెట్టి ఇద్దర్ని అరెస్టు చేశారన్నారు. దానికి బిఆర్‌ఎస్ నేతలకు దుఃఖం వస్తుందని, సోషల్ మీడియాలో వాళ్లు పెట్టిన భాష ఓ సారి వినాలని ఆయన సూచించారు. జర్నలిస్టుల ముసుగులో మమ్మల్ని మా ఇంట్లోని మహిళలపై ఇష్టారీతిలో తిట్టిస్తున్నారని బిఆర్‌ఎస్‌పై ఆయన ఫైర్ అయ్యారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడుతున్నాం. ఆ భాష వింటే రక్తం మరుగుతుంది.కుటుంబ సభ్యులను అంతేసి మాటలు అంటుంటే మీరు అసలు మనుషులేనా? మీకు భార్యా బిడ్డలు, తల్లిదండ్రులు లేరా? మీ అమ్మనో, మీ చెల్లినో,



మీ భార్యనో ఈ రకంగా మాట్లాడితే మీరు వింటారా? అని సిఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

నా భార్యను, నా బిడ్డను తిడుతుంటే నాకు నొప్పి అవుతుందని సిఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. కానీ, ఓ ఆడబిడ్డను అవమానిస్తుంటే మీకు నొప్పికాదా? ఏ సంస్కృతిలో ఉన్నారు. ముఖ్యమంత్రిగా చెబుతున్నా ఒక్కొక్కరి తోడ్కలు తీస్తా. రాజకీయ జీవితంలో ఉన్నది మేము మమ్మల్ని విమర్శించండి. మా పనితీరుపై విశ్లేషించాలని ఆయన సూచించారు. ఆ రకమైన భాషను ఆడపిల్లలే రికార్డు చేయించి తమ ప్లాట్ ఫాంలపై పోస్టులు చేస్తే ఇది మంచి పద్ధతా అని ముఖ్యమంత్రి నిలదీశారు. ఇలాంటి వారు కోర్టులకు వెళ్లి బెయిల్ తెచ్చుకుంటామనుకుంటున్నారేమో అవసరం అయితే చట్టాన్ని సవరిస్తామన్నారు. వాటిని క్షమించే ప్రసక్తే లేదని, ఉప్పుపాతరేస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఎక్కడో దగ్గర దీనికి పరిష్కారం చూపించాల్సిన అవసరం ఉందని, స్పీకర్ అనుమతితో ఒక రోజు దీనిపై చర్చ చేద్దామని సిఎం రేవంత్ పేర్కొన్నారు. దీనికి పరిష్కారం చూపకపోతే సమాజం దెబ్బతింటుందని సిఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై చట్టం చేద్దాం. ఇది నా ఒక్కరి ఆవేదన కాదు, ఇది అందరి ఆవేదన. స్వీయ నియంత్రణతో పాటు రాజ్యాంగ నియంత్రణ ఉండాలని సిఎం అన్నారు.

**కెసిఆర్.. ఈ పద్ధతి మంచిది కాదు**


కెసిఆర్ తన పిల్లలకు బుద్ధి చెప్పుకోవాలని రేవంత్ రెడ్డి అన్నారు. తిట్టించి మానసికంగా దెబ్బతీసి రాజకీయంగా ప్రయోజనం పొందవచ్చని నీవ్వేమైనా కలలు కంటున్నావేమో అది కుదరదు కెసిఆర్ అని సిఎం రేవంత్ అన్నారు. హద్దుమీరి మాట్లాడితే దాని ఫలితం అనుభవిస్తారని, పదవి ఎంతకాలం ఉన్నామనేది కాదు ఎలా పదవిలో ఉన్నామన్నది తాను లెక్కకడుతానని, ఆత్మగౌరవం చంపుకొని పదవికోసం లాలూచిపడే రాజకీయం తాను చేయనని ఆయన తెలిపారు.

# కెసిఆర్ హయాంలో తీరని అన్యాయం

**హైదరాబాద్:మార్చి15(జర్నలిస్ట్ వార్త):** గత పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో కెసిఆర్ చేసిన అప్పులకు తమ ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లో అసలు కింద రూ.88,591 కోట్లు చెల్లించగా, మిత్తి (వడ్డీ) కింద రూ.64,768 కోట్లు కలిపి మొత్తం లక్షా 53 వేల కోట్లు చెల్లించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లో రూ.4682 కోట్లు మాత్రమే అప్పు చేశామని పేర్కొన్నారు. తాము చేసిన అప్పుల్లో, ఆయన చేసిన అప్పుల గురించే ఎక్కువ ఖర్చు చేశామన్నారు. తాను పారదర్శకంగా ఉండాలని అనుకుంటున్నానని, అబద్దాల పునాదుల మీద రాష్ట్రాన్ని నిలబెట్టమని అన్నారు. మా బాసులు ప్రజలేనని, మా బాసులు ఫాం హౌస్‌లో లేరని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం జరిగిన చర్చలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అప్పులు చేసి పాలన చేస్తున్నారన్న బిఆర్‌ఎస్ విమర్శలను తిప్పికొడుతూ ముఖ్యమంత్రి ఎవరు ఎంత అప్పు చేశారు, వాటికి వడ్డీ ఎంత చెల్లించామనే అంశాలపై వివరణ ఇచ్చారు.

**ప్రధానిని పెద్దన్న అంటే తప్పేంటి..?**

ఏ రాష్ట్ర ముఖ్యమంత్రికైనా ప్రధాని పెద్దన్నలాంటి వాడేనని రేవంత్‌రెడ్డి తెలిపారు. తాను పెద్దన్న అన్నది వాస్తవమని, ఆ విషయం రికార్డుల్లో కూడా ఉందని దీనిపై అనసవర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధానిని కలిసే సంస్కారం మీకు లేకపోవచ్చు, కానీ తనకు ప్రధానిని కలిసే సంస్కారం ఉందని చెప్పారు.



32 సార్లు కాకుంటే 300 సార్లు ఢిల్లీకి పోతానని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కలుస్తూనే ఉంటానని అన్నారు. కిషన్ రెడ్డితో సహా అందరూ కేంద్ర మంత్రులను కలిశానని ముఖ్యమంత్రి వివరణ ఇచ్చారు. ఢిల్లీ వెళ్లారు. ఢిల్లీ వెళ్లారు అంటూ బీఆర్‌ఎస్ పార్టీ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ తాను దేని కోసం ఢిల్లీ వెళుతున్నానో వాళ్లకు తెలియదా అంటూ చురుకలు వేశారు. సీఎం అయిన తర్వాత ఇప్పటి వరకు 32 సార్లు ఢిల్లీ వెళ్లాను, భవిష్యత్‌లో 300 సార్లు వెళతానంటూ సిఎం రేవంత్ రెడ్డి విస్పష్టం చేశారు. ఇప్పటికే 3 సార్లు ప్రధాని మోదీని కలిశానని, అందరు కేంద్ర మంత్రులను కలిశానని చెప్పారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను కూడా కలిసినట్లు స్పష్టం చేశారు.

**గోళీలు ఆడుకోవటానికి ఢిల్లీ వెళ్లటం లేదు**

తాను గోళీలు ఆడుకోవటానికి ఢిల్లీ వెళ్లటం లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాల కోసం రాష్ట్రానికి రావాల్సిన వాటా నిధులు, పనుల కోసం వెళ్లినట్లు స్పష్టం చేశారు. అలాగే ఢిల్లీ వెళ్లి ఊరికే తిరిగి రాలేదని, ఢిల్లీ నుంచి సాధించింది ఎంతో ఉందని వివరించారు. ఢిల్లీకి వెళ్లి కేసుల మాఫీ గురించో, చీకట్లో కాళ్లు పట్టుకోవడానికో తాను వెళ్లలేదంటూ చురకలు అంటించారు. ఢిల్లీ వెళ్లిన తర్వాతే వరంగల్ ఎయిర్ పోర్టు వచ్చింది నిజం కాదా, రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం పనులు టెండర్ల వరకు వచ్చింది నిజం కాదా అంటూ ప్రతిపక్షాల విమర్శలను రేవంత్‌రెడ్డి తిప్పి కొట్టారు. రాష్ట్రానికి నాలుగు వేల కోట్ల రూపాయల ప్రపంచ బ్యాంక్ అప్పులు తీసుకొచ్చింది నేను కాదా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ల్యాండ్స్‌ను సాధించింది నేను కాదా అంటూ సభ ద్వారా బిఆర్‌ఎస్ పెద్దలను నిలదీశారు. పదేళ్లు కేసీఆర్ సీఎంగా ఉండి సాధించలేనిది తాను సాధించానని పేర్కొన్నారు.

160 ఎకరాల ఆర్మీ భూములను తెలంగాణకు అప్పగించారని, దీనికి కృతజ్ఞత చెబితే తప్పేంటని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ను కలిసి హ్యాండ్ లూం ఇనిస్టిట్యూట్ తీసుకొచ్చానని, వరంగల్‌లో పీఎం మిత్ర టెక్స్ టైల్ పార్క్ పెండింగ్ నిధులను తీసుకొచ్చానని, జహీరాబాద్ నిమ్స్‌కు రూ.1200 కోట్లు తీసుకొచ్చిన విషయాన్ని సభలో సిఎం రేవంత్‌రెడ్డి తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఢిల్లీకి వెళ్లటం వల్లే కాజిపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సాధించానని, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణ దిశగా వెళుతున్నామని, మూసీ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ నిధుల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. భారత్ సమ్మిట్ కు 100 దేశాల నుంచి ప్రతినిధులు వస్తున్నారని, తెలంగాణ రైజింగ్ కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందు కోసం కేంద్రం నుంచి చాలా అనుమతులు రావాల్సి ఉందని, దీని కోసమే ఢిల్లీ వెళుతున్నట్లు వివరించారు.

# రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా మండలిలో బిఆర్‌ఎస్ వాకౌట్

**హైదరాబాద్ మార్చి15(జర్నలిస్ట్ వార్త):** 15 నెలలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్న ఏకైక ప్రతిపక్షనేత కెసిఆర్ అని సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తెలంగాణ శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సమాధానం చెబుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకూ రూ.57 లక్షల జీతం తీసుకుని కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, అసెంబ్లీకి రావాలని కోరుతున్నా. నిద్రపోయే వారిని లేపొచ్చు కానీ.. నటించే వారిని లేపలేం. సభకు వచ్చి కేసీఆర్ విలువైన సూచనలు ఇవ్వాలి. ఆయన సభకు రాకుండానే లక్షల రూపాయలు జీతంగా తీసుకుంటున్నారు. అసెంబ్లీకి కేసీఆర్ రారు.. ఆయన తన నియోజకవర్గంలోనూ క్షేత్రస్థాయిలో పర్యటించరని అన్నారు. . రైతుల ఆత్మహత్యలకు వారి అప్పులే ప్రధాన కారణం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం. ఆరు నెలల్లోనే రూ.25 వేల కోట్ల రుణమాఫీ కింద చెల్లించాం. అన్నదాతలకు క్వింటాల్ వరికి రూ.500 బోనస్ ఇస్తున్నాం. కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాకుండానే 1.57 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాంధించాం. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ప్రజలే అంటున్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే రైతులకు నీరిస్తున్నాయి. ఎన్నికల కోడ్ సాకుతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రైతుబంధు చెల్లించాం. భూమి లేని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఇచ్చాం. రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చే పథకం తెచ్చాం. కాళేశ్వరం నుంచి చుక్కనీరు లేకుండా రికార్డు స్థాయి పంటలు పండాయి. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లే అని గతంలో కేసీఆర్ అన్నారు. కానీ మేం మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం. అలాగే మహిళా సాధికారతకు ఎన్నో పథకాలు చేపట్టాం. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దాని కోసం రూ.1,775 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో కేసీఆర్ ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఇచ్చారా?. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే మా లక్ష్యం. మహిళా సంఘాలకు వెయ్యి ఆర్టీసీ అ÷-దదె బస్సులు ఇచ్చాం. వారికి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ ఎ÷-లాంట్లు అందిస్తాం. కేసీఆర్ విషయంలో స్టేచర్‌పై మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నామని రేవంత్ చెప్పారు. కాగా, తెలంగాణ శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుండగానే బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు పెద్దఎత్తున నిరసనకు దిగారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం శాసనమండలి నుంచి బీఆర్‌ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

# వీధి కుక్కలకు ఏదో వైరస్ సోకింది

- చర్మంపై వెంట్రుకలే కనిపించడమే లేదు
- అనారోగ్యంతో చీము, నెత్తురు వ్యాపిస్తుంది
- ఆ వైరస్ మనుషులకు సోకితే ఇక అంతే సంగతి
- గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు భయపడుతున్నారు
- అధికారులైతే గ్రామాలవైపు కన్నెత్తి చూడటం లేదు









**వరంగల్/మార్చి15(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో వీధి కుక్కల సమస్య రోజురోజుకు మరింత భయాందోళనగా మారింది. ఏమైందో తెలియదు కానీ వీధి కుక్కలకు ఏదో వైరస్ సోకింది. ఈ పరిస్థితులు చూస్తుంటే ఓ చలన చిత్రం గుర్తుకు వస్తుంది. సెవెంత్ సెన్స్ సినిమాలో ఓ వీధి కుక్కకు టీకా ద్వారా వైరస్ వ్యాపింపజేస్తారు. దానివలన మొత్తం వ్యాపించి వైరస్ ప్రభావానికి గురవుతారు. దానికి విరుగుడు వైద్యం కావాలంటే బోధిధర్ముని గ్రంధాన్ని పటిష్టం చేయాలి. అందులో ఉన్న సూత్రాలను పాటించి, ప్రకృతి ప్రసాదించిన మూలికల ద్వారా ఆ వైరస్ నివారిండం ఆ చిత్రం యొక్క ముఖ్య సారాంశం. ప్రస్తుతం వరంగల్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో కుక్కల పరిస్థితి అదే విధంగా తయారయ్యిందని చెప్పాలి. వ్యాపించిన వైరస్ కారణంగా వాటికి చర్మంపై వెంట్రుకలే లేకుండా, గాయాలతో చర్మం మాదిరిగా తయారయింది. ఇంకా చెప్పాలంటే గాయాలుగా మారిన చోట వాటి కాళ్లతో అవే గీచుకుంటున్నాయి. తరువాత వాటి నుంచి చీము, రక్తం వ్యాపించి, ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఎక్కడ ఆ వైరస్ మనుషులకు వ్యాపిస్తుందోనని ప్రజలు భయపడుతున్నారు. వాటికి వ్యాపించిన ప్రమాదకర వైరస్ ఏంటి అన్న సంగతి? ఎవరికీ తెలియని పరిస్థితి చోటు చేసుకుంది. గతంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో చిన్నపిల్లలు, విద్యార్థులపై చేసిన విధ్వంసం తెలిసిందే. కనికరం లేని విధంగా అవి చిన్న పిల్లలపై దాడికి పాల్పడితే చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లల్ని హాస్పిటల్స్ తీసుకువెళ్లి చికిత్స చేయించుకుని బాగు చేసుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి.

ఇప్పుడు అలాంటి ఇలాంటి పరిస్థితి కాదు. ప్రమాదకరమైన పరిస్థితి నెలకొందని ప్రజలు భయపడుతున్నారు. గుర్తించలేని విధంగా వైరస్ వ్యాపించిన మూగజీవాలు నివాసపు సమూహాలు, జనారణ్యంలోనే సంచరించుతున్నాయి. వాటికి వ్యాపించిన భయంకరమైన వ్యాధి ఎక్కడ ప్రజలకి వ్యాపిస్తుందోనని భయభ్రాంతులకు గురవుతూ సహజీవనం కొనసాగిస్తున్నారు. ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో ప్రజలు ఉన్నారు. ఇలాంటి పరిస్థితులు చోటుచేసుకుని ప్రజలు భయపడుతుంటే కనీసం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? లేదా అన్న సందర్భంలో ఒక్క అధికారి కన్నెత్తి చూసిన పాపాన పోలేదని అధికారులపై ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.

---

## పత్రికా విలేఖరి ముసుగులో మహిళపై అఘాయిత్యం చేసిన కామాంధుడిని కఠినంగా శిక్షించాలి.

### ఎమ్మార్పీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల సదానందం



చెన్నారావుపేట/మార్చి15(జర్నలిస్ట్ వార్త):
చెన్నారావుపేట మండలం లో ప్రధాన దినపత్రిక విలేఖరి గా పనిచేసిన ఆకుల అశోక్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన వితంతు పై హత్యాచారం చేసిన సంఘటన తనను ఎంతగానో బాధించిందని వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఆర్పిఎఫ్ మేకల సదానందం తెలిపారు. విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భర్త చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మహిళపై విలేకరి ముసుకు వేసుకొని సమాజంలోని మంచి చెడులను వ్రాయాల్సిన ఓ విలేఖరి ఇలాంటి దుర్మార్గానికి దిగజారడం సభ్య సమాజం, పత్రికలు, పాత్రికేయులు ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇలాంటి కామంతో కళ్ళు మూసుకున్న దుర్మార్గున్ని కఠినంగా శిక్షించి బాధిత మహిళలకు న్యాయం చేయాలన్నారు. ఈ విషయంలో కొందరు అధికార పార్టీ నాయకులు అధికారులకు ఫోన్ చేసి అతన్ని కఠినంగా శిక్షించకుండా అడ్డుపడుతున్నారని ఆరోపణలు చెన్నారావుపేట మండలంలో సర్వత్రా వినిపిస్తున్నాయన్నారు . ఏ నాయకుడైనా అలాంటి దుర్మార్గుడికి పైరవీలు చేయకుండా కఠిన శిక్ష పడేలా చట్టానికి అధికారులకు సహకరించాలన్నారు. బాధితులకు న్యాయం జరగని పక్షాన ఎమ్మార్పీఎఫ్ బాధితురాలి పక్షాన ఎంతవరకైనా పోరాడుతామన్నారు. అండగా నిలబడతామని చెప్పుకొచ్చారు.

---

## రోడ్డు పనులు ప్రారంభం చేయాలిఅంటూ రోడ్డు ఎక్కిన గ్రామ ప్రజలు





**తల్లాడ/మార్చి15(జర్నలిస్ట్ వార్త):**
తల్లాడ మండల , ముదునూరు రంగాపురం పలు గ్రామాలకు వెళ్లి రహదారులు కంకర రాళ్లు టూవీలర్ల ప్రయాణం వెళుతున్న ప్రయాణికులపై మోకాళ్ళకి కాళ్ళకి రాళ్లు తగలడం జరుగుతుందని శనివారం పలు గ్రామ ప్రజలు మా రోడ్డును పరిష్కారం చేయాలని రోడ్డు మరమ్మతులు తక్షణమే చేపట్టాలని గ్రామస్తులు రహదారికి అడ్డంగా నిరసన చేయడం జరిగిందిగ్రామంలో మొన్నటి వర్షాకాలంలో వానలు వల్ల, చెరువు కట్టలు తెగిపోవడం జరిగింది అంతే కాకుండా, రంగాపురం నుండి కలగూడెం, బసాపురం వెళ్లే రోడ్డు వర్షాలు కారణం గా చాలా చోట్ల రోడ్డు మరమ్మత్తులు వరికోతకు రావడం తో రైతులు, పశు వులు కి గడ్డి కోసుకుని రావడం కి, వరి కోత మిషిన్స్, ట్రాక్టర్లు వెళ్లడంకి చాలా ఇబ్బంది పిరికడు మట్టి కుడా పోయలేదు, చెరువుల కట్ట రోడ్డు గత రెండు సంవత్సరాల ఆర్ఎంబి రోడ్డు నిర్మించిన , నత్త నడకని సాగుతున్నాయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు, పడుతున్నారు ఎప్పటికైనా ప్రభుత్వం అధికారులు ప్రజలకు న్యాయం చేయాలనిరంగాపురం ముద్దునూరు, ప్రజలు అధికారుల్ని వేడుకుంటున్నారు , ,వర్షాకాలం వస్తే రోడ్డు డ్రైనేజీ వాటర్ పోనీ పరిస్థితి తక్షణమే ఎం డి ఓ నీ పరిష్కరించమని ఈ కార్యక్రమంలో రంగాపురం ముద్దునూరు ప్రజలు పాల్గొన్నవారు, టిడిపి రైతు సంఘం నాయకులు రావూరి రవి ప్రసాద్,గొడుగునూరి నర్సిరెడ్డి, శీలంప్రతాపరెడ్డి ,రాములు ,వెంకటేశ్వర్లు,తదితరులు ఉన్నారు.

---

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్

### - జయహెూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ



**పర్వతగిరి/మార్చి15(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని చింత నెక్కొండ, చౌటపల్లి, కొంకపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు జయహెూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పరీక్ష మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొంకపాక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాశాఖాధికారి గాయపు లింగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు అక్కినపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సాయం చేయాలనే లక్ష్యంతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి 7 ఏళ్లుగా అనేకంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. పి.ఆర్.టి.యు మండల అధ్యక్షులు భూక్యా రాములు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు మండల కార్యదర్శి నాగేశ్వర్ రావు, హెండాష్టర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు




**పర్వతగిరి/మార్చి15(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన ధోనికేన ఐలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నేతలు మృతురాలు పార్థివధేహానికి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి వ్యక్తపరిచి, మనోధ్యైర్యాన్ని కల్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉప అధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ప్యాక్స్ డైరెక్టర్ జుల్లపెల్లి గంగాధర్ రావు, దేవస్థాన డెరెక్టర్లు దారం పూర్ణచందర్, బొట్ల వీరస్వామి, ముఖ్య నాయకులు పిన్నింటి సునీల్ రావు, రంగు జనార్ధన్, వంగ సాయికృష్ణ, కొమ్ము రమేష్, చిరుకొండ వెంకన్న, పాపారావు, మంగ్యా నాయక్, బొట్ల వెంకన్న, మధుగాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జీవన నైపుణ్యాలపై విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమం



పర్వతగిరి/మార్చి15(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు అధ్యక్షతన శనివారం స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తహశీల్దార్ వెంకటస్వామి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు నిరుత్సాహ భావంతో ఉండరాదని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు, జీవన నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. పరిశీలకులు రిటైర్డ్ గణిత ఉపాద్యాయులు రమేష్ మాట్లాడుతూ స్ఫూర్తి కార్యక్రమం ద్వారా 10 అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థి దశ నుంచే బాల బాలికలు జీవన నైపుణ్యాలను కలిగి ఉండాలని పేర్కొన్నారు. తద్వారా క్రమశిక్షణతో కలిగిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. అందుకు తగినట్లుగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ టెక్నాలజీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



**పర్వతగిరి/మార్చి15(జర్నలిస్ట్ వార్త):**
ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ (ఏఐ) టెక్నాలజీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపులింగారెడ్డి అన్నారు. శనివారం గోపనపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కొరకు గోపనపల్లి ఉన్నత పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ లో ఏర్పాటు చేయబడిన ఏఐ టెక్నాలజీ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా టెక్నాలజీ రంగంలో ఏఐ టెక్నాలజీ అనేది ఒక విప్లవమని అభివృద్ధి చెందిన దేశాలన్నీ ఏఐ టెక్నాలజీని వినియోగిస్తు అభివృద్ధిలో ముందుకుపోతున్నాయని అన్నారు. ఈ తరుణంలో టెక్నాలజీనీ గోపనపల్లి పాఠశాల విద్యార్థులకు అందించడం అభినందనీయమని అన్నారు. జిల్లావ్యాప్తంగా11పాఠశాలల్లో ఈ తరగతులు ప్రారంభమయ్యాయని చెప్పారు. పర్వతగిరి మండలంలో గోపనపల్లి ప్రాథమిక పాఠశాల ఎంపిక అయినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఏ. భిక్షపతి, గోపనపల్లి ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ పురుషోత్తమరావు, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ శేషమ్మ, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# దోమల నివారణకు ఫాగింగ్

పర్వతగిరి/మార్చి15(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండల కేంద్రంలో దోమల నివారణ కొరకు శనివారం గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామంలోని పురవీధులలో దోమల మందు(ఫాగింగ్) పిచికారి చేశారు. పర్వతగిరి మండల పరిషత్ అధికారి, పర్వతగిరి గ్రామ పంచాయతీ స్పెషల్ అధికారి ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్ ఆదేశానుసారం దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చ్టేపడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి రఘు తెలిపారు.

# చెరువులో అక్రమ నిర్మాణాలు

## ఎఫ్.టి.యల్ పరిధిలో ఫంక్షన్ హాల్ నిర్మాణం



**పర్వతగిరి/మార్చి15( జర్నలిస్ట్ వార్త):** ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం యాకుబ్ బాబా దర్గా చెరువులో అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. దర్గాగా చెరువు ఎఫ్.టి.యల్ ను మొరంతో చదును చేసి రేకులతో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపడుతున్నారు. ఏకంగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెరువును పూడ్చి, ఫంక్షన్ హాల్ నిర్మిస్తుండడంతో అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అన్నారం దర్గా చెరువు ఎఫ్టీఎల్ సర్వే నెంబర్ 485/4 లో రాత్రికి రాత్రే మొరం పోయించి, ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టారు. నిర్మాణ పనులన్నీ రాత్రిపూట చేపడుతున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఒక వైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరువుల పరిరక్షణకై హైడ్రా ఏర్పాటు చేసి చెరువులను రక్షిస్తున్నారు. కాంగ్రేస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు చెరువును కబ్జా చేసి, నిర్మాణాలను చేపడుతుంటే ఎవరూ పట్టింపు చేయడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు అక్రమ నిర్మాణాన్ని తొలగించి, చెరువును కాపాడాలని గ్రామస్తులు అధికార యంత్రాంగాన్ని, వర్ధన్నపేట ఎమ్మెల్యేను వేడుకుంటున్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**రాయపర్తి/మార్చి15(జర్నలిస్ట్ వార్త):**
మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండీ చాందు పాషా కుమారుడు ఎండీ నజీర్ ఇటీవల అనారోగ్యం తో మరణించగా శనివారం బాధిత కుటుంబాన్ని బిఆర్ఆర్ నాయకులు లేతకుల రంగా రెడ్డి పరామర్శించి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వార్,చెన్నబోయిన యాకయ్య, ఎండీ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బిల్లా పరామర్శ



**రాయపర్తి/మార్చి 15(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిత వెంకన్న గుండె పోటు తో మరణించగా శనివారం ఆయన పార్థివ దేహాన్ని మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు,గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్,గారే బిక్షపతి,మల్యాల నరసింహమూర్తి,ఎండి గౌస్,అయిత కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి/మార్చి15(జర్నలిస్ట్ వార్త):**
మండలంలోని సన్నూరు,శివరామపురం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు రాజు-సంధ్యల వివాహ వేడుక తొర్రూరు రెడ్డి గార్డెన్ లో జరిగిన శనివారం వివాహ వేడుకలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జి హను మాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హ్యామ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాన్సిరాం ఆశయ సాధనకు కృషి చేయాలి

రాయపర్తి/మార్చి15(జర్నలిస్ట్ వార్త):కాన్సిరాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల ఇన్చార్జి గారే వెంకటస్వామి అన్నారు.శనివారం మండల కేంద్రంలోనీ అంబేద్కర్ సెంటర్ లో కాన్సిరాం 91వ జయంతి వేడుకలను ధర్మ సమాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుగొండ గణేష్,ఉపాధ్యక్షులు గద్దల శ్రీకాంత్, మండల నాయకులు కందుకూరి సదానందం, ఇల్లబెల్లి సాగర్, కొత్తూరు మల్లేష్, గారే మహేందర్, గారే విష్ణు, నాగరాజు, అశోక్, గారే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా నామా జన్మదిన వేడుకలు



**కల్లూరు/మార్చి15 (జర్నలిస్ట్ వార్త):**మండల పరిధి కృష్ణ బంజరు గ్రామ పంచాయతీ పరిధిలో గల విశ్వబ్రాహ్మణ కాలనీలో నామా ప్రధాన అనుచరులు పోలోజు సుధాకరాచారి ఆధ్వర్యంలో శనివారం శ్రీ దుర్గ గణేష్ వీర బ్రహ్మేంద్రస్వామి దేవస్థానం లో ముందుగా పూజలు నిర్వహించి అటు పిమ్మట నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నుండి ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ లోక్ సబాపక్ష నేత నామా నాగేశ్వర్రావు జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా బారీ కేక్ ను కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నామా ప్రధాన అనుచరులు పోలోజు సుధాకరా చారి,తూముల శ్రీనివాసాచారి,రామడుగు కృష్ణమాచారి, సంగోజు రవి,పోలజు సత్యన్నారాయణ, ఖంబంపాటి నరసింహాచారి,పతకముడి శ్రీకాంత్ నామా అబిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచితంగా బస్ పాసులు పంపిణీ



**కల్లూరు/మార్చి15(జర్నలిస్ట్ వార్త):**
మండలపరిధిలో రఘునాథ గూడెం గ్రామపంచాయతీలో శనివారం అర్హులైన దివ్యాంగులకు కల్లూరు న్యూ ప్రతాప్ ల్యాబ్, ఎక్స్ రే యజమాని పెడకంటి రామకృష్ణ ఆర్థిక సహకారంతో సత్తుపల్లి ఆర్టీసీ డిపో వారి చేత ఉచితంగా బస్పాసలను పంపిణీ చేశారు. ఆర్టీసీ వారు అందించే బస్పాసులతో పల్లె వెలుగు ,ఎక్స్ప్రెస్, డీలక్స్ బస్సులలో 50% రాయితీతో ప్రయాణించవచ్చునని అన్నారు. ఒక్కొక్క ఐడి కార్డుకు అయ్యే ఖర్చు ను పెడకంటి రామకృష్ణ ఆర్థిక సహకారంతో గ్రామపంచాయతీ పరిధిలోని అర్హులైన దివ్యాంగులందరికీ అందించటం జరుగుతుందని అన్నారు. రఘునాథ గూడెం గ్రామపంచాయతీ పరిధిలో రఘునాథబంజర నుండి అర్హులైన దివ్యాంగులు ఈ బస్సు పాసులను అందుకున్నట్లు ఆర్టీసీ వారు తెలిపారు. సుదూర ప్రాంతమైన సత్తుపల్లి కి వచ్చి దివ్యాంగులు బస్సు పాసులు తీసుకోవడం వ్యయ ప్రయాసలతో కూడుకున్న విషయం కావడంతో తమ స్వగ్రామంలో క్యాంపు ఏర్పాటు చేసి ఉచితంగా దివ్యాంగులందరికీ బస్ పాసులు అందించాలని సంకల్పంతో ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించిన పెడకంటి రామకృష్ణను పలువురు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్సు ఆఫీసర్ కిన్నెర. ఆనందరావు, సిబ్బంది కంచి.శాంసన్ పలువురు గ్రామస్తులు దివ్యాంగులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులకు భంగం వాటిల్లకూడదు

**భూపాలపల్లి/మార్చి15(జర్నలిస్ట్ వార్త):**



వినియోగదారుల హక్కులకు భంగం వాటిల్లకూడదని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీమతి కంప అక్షయ అన్నారు.కొడవటంచ దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన న్యాయసేవాధికార సంస్థ స్టాల్ ను శనివారం ఆమె సందర్శించారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సందేశాన్ని ఇచ్చారు. నిత్య జీవితంలో అందరం చిన్నదో పెద్దదో, ఏదో ఒక వస్తువు కొంటునే ఉంటామని అన్నారు. అవగాహన రాహిత్యం వలన ఇటు వినియోగదారులకు అటు ఆర్థిక వ్యవ్యస్థకి నష్టం జరుగుతుందని ఆమె తెలిపారు.సమాజంలోని ప్రతి వ్యక్తి వినియోగదారుడే అని, అయినప్పటికీ వినియోగదారుల హక్కుల గురించి, విధుల గురించి చాల మందికి అవగాహన లేదన్నారు.వినియోగదారుల హక్కులకు గూర్చి ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్ లో స్టూడెంట్స్ లెట్ కాన్ఫరెన్స్






**సత్తుపల్లి/మార్చి15(జర్నలిస్ట్ వార్త):**సత్తుపల్లి నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నర్సరీ, పిపి 1, పిపి 2 క్లాసులకు లెట్ కాన్ఫరెన్స్ శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఖమ్మం జోన్ ఏజీఎం యోగా రామ్ కి హాజరై కార్యక్రమాని పర్యిలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరం మొత్తం జరిగిన యాక్టివిటీస్, బోధనాంశాలు చూపరులకు చూపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ క్రాంతి, ప్రిన్సిపల్ రేఖ, రామ్మూర్తి. కోఆర్డినేటర్లు ప్రవీణ్, వినోద లక్ష్మి, నీలిమ,ఏవో జగదీష్ ,వి. పి అనూష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు 100శాతం హాజరవ్వాలి


## సిడి పీఓ.కనకదుర్గ



**సత్తుపల్లి/మార్చి15(జర్నలిస్ట్ వార్త):**
అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు 100శాతం హాజరవ్వాలని సిడి పీఓ.కనకదుర్గ అన్నారు. శనివారం సత్తుపల్లి మండలంలోని బుగ్గపాడు,గాంధీనగర్ అంగన్వాడి కేంద్రాలను ఐసిడిఎస్ సిడిపిఓ ఎన్ కనకదుర్గ ఆకస్మికంగా సందర్శించారు. స్టాక్, ఫ్రీ స్కూల్ కార్యక్రమాలు, పిల్లల బరువులు, ఎత్తులు పరిశీలించి సిలబస్ ప్రకారం చెప్పాలని టీచర్లకు ఆదేశించారు. కేంద్రాలలో పిల్లలకు తాగునీటిని ఇవ్వాలని, వంద శాతం హాజరు ఉండాలన్నారు. ఆరోగ్య లక్ష్మి భోజనం గర్భిణీలు బాలింతలు అంగన్వాడి సెంటర్ లోనే తినాలని బాక్సులలో ఇళ్ళకి పంపించవద్దని సూచించారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ కు మరమ్మత్తులు

## -తలెత్తుతున్న ట్రాఫిక్ ఇబ్బందులు





సత్తుపల్లి/మార్చి15(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి పట్టణం లో మిషన్ భగీరథ పైప్ లైన్ లకు తరచూ మరమ్మత్తుల తో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. అసలే రద్దీగా ఉండే రింగ్ సెంటర్లో రెండు మూడు నెలలకు ఒకసారి మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తులకు గురవుతున్నాయి ఈ క్రమంలో పెద్దపెద్ద గోతులు తీసి రోజులు తరబడి పనులు చేయడంతో ఇబ్బందు తలెత్తుతున్నాయి. పైపులు లీకేజీ సమస్య పునరావృత్తం కాకుండా శాశ్వత పరిష్కారం చేపట్టాలని పైపులు మరమ్మతులు చేసిన వెంటనే రోడ్డు గోతులు లేకుండా చేయాలని స్థానిక ప్రజలు వాహనదారులు కోరుకుంటున్నారు.

# ఆలయ అభివృద్ధికి నగదు అందజేత



**గణపురం/ మార్చి15(జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో గణపురం వాస్తవ్యులు రిటైర్డ్ టీచర్ నరహరి ఆలయ అభివృద్ధి కొరకు 5116 రూపాయలను ఆలయ అధ్యక్షులకి శనివారం అందించారు.ఏప్రిల్ 6 ఆదివారం జరగబోయే శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ్ మహోత్సవ లగ్న పత్రికను వేద పండితులు గోవర్ధన దుర్వాస చార్యులు ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ కి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్ర స్వామి కళ్యాణం మహోత్సవానికి

# కోటి తలంబ్రాల శోభయాత్ర శోభయాత్ర




భూపాలపల్లి/మార్చి15(జర్నలిస్టు వార్త): జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘన్పూర్ మండలం ధర్మ రావు పేట గ్రామంలో శనివారం శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో కోటి తలంబ్రాల శోభయాత్ర అంగరంగ వైభవంగా గ్రామ నలువీధులలో విజయవంతంగా జరిగిందని ఉమామహేశ్వర సేవా సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 41 రోజులుగా గోటి తలంబ్రాల కార్యక్రమం ఒక మహా దీక్ష లాగా ఒక యజ్ఞముల పూర్తి చేశామన్నారు.ఈ కార్యక్రమంలో వందలాదిమంది స్వచ్ఛందంగా పాల్గొని కోలాట ఆటపాటలతో పిల్లలు పెద్దలు అందరూ ఐకమత్యంగా కోటి తలం రాల శోభయాత్ర జరిగిందని తెలిపారు. ఈ కోటి తలంబ్రాల కార్యక్రమానికి సహాయ సహకారరం అందించిన దాతలు జయశంకర్ జిల్లా మిల్లు అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కోరి రవి,ములుగు జిల్లా రైస్ మిల్లర్ ఆరే సమ్మయ్య,అక్క పెల్లి రామకృష్ణ,మంతుర్తి భద్రయ్య దూడ సతీష్ తదితరులు ఉన్నారన్నారు.


## బహుజన ఉద్యమ పితామహుడు

# కాన్షీరామ్ కు ఘన నివాళి



ఖమ్మం/మార్చి15(జర్నలిస్ట్ వార్త):ఖమ్మం, బహుజన ఉద్యమ పితామహుడు మాన్యవార్ కాన్షీరామ్ 91వ జయంతి సందర్భంగాశనివారం ఖమ్మం మయూరి సెంటర్ లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర మహనీయులు కాన్షీరామ్ 91వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, నివాళు లర్పించారు. కాన్షీరామ్ బహుజన పోరాట ఘట్టాలను, వారు బహుజన జాతుల సంక్షేమ కోసం చేసిన కృషిని కొనియాడినారు. కాన్షీ రామ్ కి కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ఇవ్వాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ జయంతి కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొర కొప్పు రామారావు ,బహుజన్ నేత మట్టే గురుమూర్తి, మాల మహానాడు నేత దామల సత్యం , బామ్ సేఫ్ నేత బసవయ్య , బహుజన్ వాదులు ప్రజలు, పాల్గొన్నారు

# సత్తుపల్లి సబ్ జైలర్ గా కుటుంబ రాజు బాధ్యతలు






సత్తుపల్లి/మార్చి15(జర్నలిస్ట్ వార్త):సత్తుపల్లి సబ్ జైలర్ గా ఉబ్బలా కుటుంబ రాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన మధిర సబ్ జైలురుగా పనిచేస్తూ వచ్చారు. ఈనెల 11న రిమాండ్ ఖైదీ పరారై పట్టుబడిన ఘటనలో సబ్ జైలర్ సోమరాజు సంపత్. వార్డర్ మారేశ్వరరావు, శ్రీను సస్పెండ్ అయ్యారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా

# విద్యార్థులకు పాఠాలు బోధించాలి

### -జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి









**చెన్నారావుపేట/మార్చి15 (జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏఐ బోధన విద్యార్థుల సామర్థ్యాల సాధన కోసం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా విద్యార్థులకు పాఠాలు బోధించాలని ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి సూచించారు మండలంలోని జల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా కలెక్టర్ హాజరై ఏ ఐ ఆర్టీఫిజీషియన్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ పరిజ్ఞానం కోసం విద్యార్థులకు కంప్యూటర్లను ప్రారంభించారు. మండలం లోని జల్లి, పాపయ్యపేట,లింగాపురం ప్రాథమిక పాఠశాలలో ఈ కృత్రిమమేధ ప్రోగ్రాం ను ప్రారంభించారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యం లలో వెనుకబడిన విద్యార్థులకు ఈ అరిఫిషియల్ ఇంటిలిజెన్స్ కార్యక్రమం బాగా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పదవ తరగతి విద్యార్థులు మంచి ఉత్తమమైన ఫలితాలను తీసుకురావాలని విద్యార్థులకు పలు సూచనలు అందించారు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వంట పాత్రలు శుభ్రంగా కడిగి వంట చేయాలని వంట వండే వంట కార్మికులకు సూచించారు బియ్యాన్ని శుభ్రంగా కడిగిన తర్వాతనే వంట పాత్రలో వేయాలని సూచించారు అలాగే అంగన్వాడి కేంద్రం సందర్శించి విద్యార్థులకు బాలింతలకు నాణ్యమైన సరుకులను అందించాలని గడువు తేది ముగిసిన పాల ప్యాకెట్స్ ను బాలింతలకు అందించరాదు జాగ్రత్తగా చూసుకొని చిన్నారులకు అందించాలని పలు సూచనలు సలహాలు అందించారు.అనంతరం పాపాయిపేట లింగాపురం పాఠశాలలలో క్లాసులను ప్రారంభించారు. ఈ





కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్, ఏ ఎం ఓ జిల్లా అధికారి ఉంద్రాతి సృజన్ తేజ, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ ,జిల్లా రిసోర్స్ పర్సన్ రాయపరెడ్డి, ఎంపీ ఓ శ్రీధర్ రాజు, ఏ ఎస్ ఐ లక్ష్మణమూర్తి ,జగన్మోహన్ ,ఈ ర్యా పాధ్యాయులు అంగన్వాడీ సిబ్బంది సీఆర్పీలు గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారుల హక్కుల చట్టాన్ని ఉపయోగించుకోవాలి

### -హ్యూమన్ రైట్స్ సొసైటీ.



కల్లూరు/మార్చి15(జర్నలిస్ట్ వార్త): వినియోగదారుల హక్కుల చట్టాన్ని ఉపయోగించుకోవాలని హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం అన్నారు.కల్లూరు మండలం, ముగ్గు వెంకటాపురం (చైతన్య నగర్ )గ్రామంలో శనివారం అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకలను బహుజన అభ్యుదయ సేవా సమితి కి అనుబంధంగా నడుస్తున్న హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ నాణ్యతలేని వస్తువులు, కల్తీ పదార్ధాలు మార్కెట్లోనికి వచ్చి మనిషి మనుగడను, ఆరోగ్యాన్ని దెబ్బతిస్తున్నాయని, వాటిని ప్రశ్నించేందుకు ప్రతి పౌరుణ్ణి హ్యూమన్ రైట్స్ సొసైటీ చైతన్య పరుస్తుందని అన్నారు. మనం ప్రశ్నించే వరకు ఈ మోసాలు ఆగవని అన్నారు.అనంతరం కో ఫౌండర్ ఆదూరి మణి, జాతీయ అధ్యక్షులు ఇనపనూరి మహేందర్ నాథ్, జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోట వెంకట్,రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగుల వెంకటేశ్వరరావు,మాట్లాడుతూ ఏదైనా వస్తువు కొన్నప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, ఎక్సపైరీ డేట్ చూసుకోవాలని కోరారు. వినియోదరులు మోసానికి గురైనా, ఏ షాప్ లోనైనా యం ఆర్ పి రేటు కంటే ఎక్కువ ధరకు వినియోగదారుడికి అమ్మినా అందుకు సంబందించిన ఆధారాలతో జిల్లా వినియోగదారుల ఫోరమ్ లో పిర్యాదు చేసి తగు న్యాయం పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కువ్వారపు విజయరావు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లిముంత వెంకటేశ్వరావు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ అయిలూరు శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ కన్నెపోగు వెంకటేశ్వరావు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పఠాన్ రోషిని ఖాన్, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కోట అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సుతో బోధన





ధర్మసాగర్/మార్చి15 (జర్నలిస్ట్ వార్త): దేవునూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ మేధస్సు తో బోధన హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని దేవునూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు వారి అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు కంప్యూటర్ల సాయంతో కృత్రిమ మేధా అనే సాంకేతికత ద్వారా పాఠాలు బోధించే కార్యక్రమాన్ని మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ శనివారం ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృత్రిమ మేధా పాఠ్యాంశాలను తెలుగు ఆంగ్లం, గణితం సబ్జెక్టులలో అభ్యసన సామర్థ్యాలను సాధించడంలో వెనుకబాటులో ఉన్న విద్యార్థులకు కృత్రిమ మేధ ద్వారా ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయినిచే బోధన చేస్తారు.ప్రాథమిక దశలోనే విద్యార్థికి దృశ్య,శ్రవణ జ్ఞానం చేకూరి వారి సామర్థ్యాలు మెరుగుపడతాయి అన్నారు .విశిష్ట అతిధి ధర్మసాగర్ స్కూల్ కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులకు కృత్రిమ మేధా సాంకేతికతతో వర్చువల్ రియాల్టీ విధానంలో బోధన జరుగుతుందని కాబట్టి ,అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడతాయి.దీని ద్వారా విద్యార్థి ఎంత మేరకు అర్థం చేసుకున్నాడు, అనేది సాఫ్ట్వేర్ గుర్తించి అర్థం కాని వారికి మరికొంత మెరుగ్గా బోధన చేస్తుంది అలాగే వారి పురోగతిని కూడా మదింపు చేస్తుంది అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు సునంద ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ ,విషయ నిపుణులు మల్లికార్జున్, ఉన్నత పాఠశాల ,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కరిజాన్ని ఒడిసి పట్టిన యోధులు

## - రాజ్యాధికారాన్ని సాధించిన పోరాట తత్వవేత్త - మాన్య శ్రీ కాన్షీరాం జయంతి వేడుకలు



**వర్ధన్నపేట/మార్చి15(జర్నలిస్ట్ వార్త):**
వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో అంబేద్కరిజం జేఏసీ ఆధ్వర్యంలో శనివారం మాన్యశ్రీ కాన్సిరామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్సిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మూల సిద్ధాంతాన్ని గట్టిగా పట్టుకుని భారతదేశ రాజకీయ వ్యవస్థలో పెను భూకంపాన్ని సృష్టించి, సామాజిక రాజకీయ, సాంస్కృతిక సమానత్వానికి పునాది వేసిన యోధులు మాన్యశ్రీ కాన్షీరాం అన్నారు.అంబేద్కర్ పరినిర్వాణం చెందితే, నిద్రాహారాలు మాని రోదిస్తున్న తన సహచరుని ద్వార అంబేద్కర్ జీవిత చరిత్రను తెలుసుకొని, తను పని చేస్తున్న సంస్థలో అంబేద్కర్, బుద్ధ జయంతిలకు సెలవు నిరాకరించడంతో చలించి పోయి తన ఉద్యోగానికి రాజీనామా చేసిన పోరాట తత్వవేత్త అన్నారు. గృహస్తు జీవితం అక్కర లేదు, తన జీవితం అంతా బహుజనులకు అంకితం చేస్తాను అని తన తల్లి దండ్రులకు ఉత్తరం ద్వారా తెలిపిన నిర్ణీత కాన్సీరాం అన్నారు. అంబేద్కర్ వదిలి వెళ్లిన సిద్ధాంతాన్ని పట్టుకొని సైకిల్ ప్రయానం చేపట్టారు. ఊరూరా తిరిగి అంబేద్కర్ ఆలోచనలను సిద్ధాంతాలను ప్రచారం చేసి, సమాజాన్ని చైతన్యం చేసారు. బీఎస్పీ పార్టీని స్థాపించి ఓటు హమారా రాజ్ తుమారా నహీ చలెగా నహీ చాలేగా అంటూ అగ్ర కుల రాజకీయ నాయకులని భయభ్రాంతులకు గురిచేశారు. దేశ్కీ నేత కైసాహెూ కాన్షీరాం జైసాహెూ (దేశ నేత ఎట్లా ఉండాలి అంటే కాన్షిరాం)లా ఉండాలని అనేలా బహుజనుల ద్వార మెప్పు పొందారు. పే బ్యాక్ టు సొసైటిని ఏర్పాటు చేసి, తమ జాతులకోసం మేధస్సు, మని, మోరల్ సపోర్ట్ అందించాలని ఉద్యోగస్తులకు దిశా నిర్దేశం చేసారు.
తను బ్రతికి ఉండగానే బీఎస్పీ పార్టీని పార్టీని జాతీయ పార్టీగా చేయాలని భావించి, వారు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉన్నా తన రాజకీయ వారసురాలిగా కుమారి మాయవతిని దేశంలోనే అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసి సఫలీకృతులయ్యారు. బలమైన సామాజిక రాజకీయ సాంస్కృతిక ఉద్యమాలతో తెలంగాణ కేంద్రంగా ఉన్న 93 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఏకం చేసి బలమైన సైద్ధాంతిక నిర్మాణం కోసం మహనీయుల ఉద్యమ పరంపరాన్ని కొనసాగించాల్సిన తరుణం ఆసన్నమైంది, గురుతర బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. మహనీయుల అడుగు జాడల్లో నడిచేందుకు మానసికంగా సన్నద్ధతకు నేటి కాన్షీరాం జయంతి మార్చి15 నుండి అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు పవిత్రులైన, పోరాట పటిమ గల మహనీయుల మాసంగా బహుజన సమాజం గుర్తించి వేడుకలు ఘనంగ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.
అంబేద్కర్, కాన్షీరాం చెప్పినట్లు రాజకీయేతర పునాదులు లేకుండా రాజకీయంగా విజయం సాధించలేమనే సత్యాన్ని, ముఖ్యంగా దళిత సమాజం గుర్తు పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.%జ%అంబేద్కరిజం ఉద్యమాన్ని మాన్య శ్రీ కన్షిరాం కొనసాగించి, రాజకీయ ఫలితాలు సాదించినట్లుగానే, బహుజన సమాజమంత తాత్కాలిక ప్రయోజనాలకు ప్రాకులాడకుండా చిత్త శుద్ధి, నిబద్ధతతో ఎక్కడ కూడా సైద్ధాంతికతకు మకిలం అంటకుండా సత్ప్రవర్తనతో రాజ్యాధికారం వైపు పరుగిడాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట అంబేత్కరిజం సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కు టిడిపి మద్దతు



ధర్మసాగర్/ మార్చి15 (జర్నలిస్ట్ వార్త): ఏబిసిడి వర్గీకరణకు టిడిపి పార్టీ పూర్తి మద్దతిస్తుందని టిడిపి రాష్ట్ర నాయకులు భైరపాక ప్రభాకర్ అన్నారు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని మెయిన్ రోడ్డు వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఏడవ రోజుకు చేరుకున్నాయి దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించి దీక్షను ఉద్దేశించి బైరపాక ప్రభాకర్ మాదిగ, పిట్టల శ్రీనివాస్ వరంగల్ పార్లమెంట్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకుండా మాదిగలను మోసం,దగా చేయడం జరుగుతుంది కావున ఇప్పటికైనా తక్షణమే ఉద్యోగ నియామక ఫలితాలను నిలిపివేసి ఎస్సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి వర్గీకరణతో కూడిన నియామకాలను చేపట్టి మాదిగల మన్ననాలను పొందాలని,లేనియెడల రేపు స్టేషన్ఘన్పూర్ లో జరుగు సభకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ పై స్పష్టమైన వైఖరి తేల్చకపోతే తెలుగుదేశం పార్టీ తరఫున మేము సైతం మాదిగల న్యాయమైన డిమాండ్ కోసం వివిధ రూపాలలో సీఎం సభలో నిరసన తెలియజేసి సీఎంను అడ్డుకుంటాము అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాదాసి అబ్రహం, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎం జె పి ఎస్ మాదిగ జర్నలిస్టు ఫోరం సంఘ నాయకులుఇస్సాంపల్లి రమేష్ మాదిగకొట్టే లెనిన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ,వికలాంగుల మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములు తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




**వరంగల్/మార్చి15(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణితో కలసి శనివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు.ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలు అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహశీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహశీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏఐఎంఐఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫాదర్ ఆగస్తో కొలంబో జన్మదిన వేడుకలు

## -ఫాతిమా నగర్ ఆఫీసులో కేక్ కట్ చేస్తున్న బైరపాక ప్రభాకర్



**ధర్మసాగర్/ మార్చి15 (జర్నలిస్ట్ వార్త):**
హనుమకొండ జిల్లా ఫాతిమా నగర్ ఎఫ్ సి టి ఆఫీసులో
ఫాదర్ కొలంబో గాజన్మదినం శనివారం ఘనంగా ఈ సందర్భంగా బైరపాక ప్రభాకర్ మాట్లాడుతూ ఆనందదాయకము ఇటలీలో జన్మించి ఇండియాలోని వరంగల్ మేత్రాసనంలో తన సేవలను మనకు అందించడము నిజంగా దేవుడు పంపిన దూతగా అభివర్ణించవచ్చు వచ్చని వారు చేసిన అనేక సంక్షేమ పథకాలు విద్య కోసము ఎల్కేజీ నుండి టెన్త్ క్లాస్ వరకు ఇంటర్, డిగ్రీ ,పీజీ, ఇంజనీరింగ్ ,మెడికల్ కాలేజీ ఐటిఐ ,విద్యాలయాలు స్థాపించారు పేదలకు విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారు పేదలకు స్కాలర్షిప్స్ అందించి పేదలకు వైద్యం కోసం హాస్పిటల్స్ కట్టించిన ఘనత కులం దక్కుతుందని అన్నారు ఉచితంగా వైద్యాన్ని పేదల జీవితాన్ని బాగు చేయాలని కుట్టు అల్లికల ద్వారా ఎంబ్రాయిడరీ ద్వారా వారికి ఉపాధి కల్పించినారని అన్నారు. అనేక పథకాలు స్థాపించిన ఆ మహనీయుని జన్మదినం మన అందరి ఇంట పండుగ దినముగా జరుపుకోవాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో జ్యోతి, సుగుణ, రాజేష్,యుగంధర్ ,కనక స్వామి, రమేష్, శ్రీనివాస్, రాజు, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# 64 పాఠశాలలు, వసతి గృహాల్లో స్ఫూర్తి కార్యక్రమం



**వరంగల్/మార్చి15(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని 10 మండలాల్లోని 64 పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న 6 నుండి 9 తరగతి విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమం జిల్లా అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆలోచనల మేరకు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు జిల్లాలో మొట్టమొదటిసారిగా వినూత్న రీతిలో ఈ నెల 8వ, తేదీన జిల్లాలో శ్రీకారం చుట్టారు. విద్యార్థులకు అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు జిల్లా అధికారుల సమన్వయంతో విద్యార్థులకు ఉద్వేగాలను ఎదుర్కొనే నైపుణ్యాలపై వివరించి, వారిలో ఆత్మస్థైర్యం కల్పించారు. ఇదివరకే వరంగల్ జిల్లాలోని 13 మండలాల్లో విద్యానభ్యసిస్తున్న 6 నుండి12వ, తరగతి ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బాల బాలికలు ప్రతి శనివారం 4 వారాల పాటు స్ఫూర్తి కార్యక్రమాలను నిర్వహించి, 10, 12 తరగతి పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారికి ఎదురయ్యే సమస్యలు పోటీ తత్వం, అడ్డంకులు, సవాళ్లు, అనుకోని పరిస్థితులు, ఒత్తిడీలు, ఎత్తుగడలు, సమయస్ఫూర్తి తదితర అంశాలపై ఒత్తిడిని జయించి, సామర్థ్యాలు పెంపొందించుకోనే విధంగా ఈ కార్యక్రమం ద్వారా వివరించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాలలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులుగా నియమించిన వివిధ శాఖల జిల్లా అధికారులు ఆయా పాఠశాలల వసతి గృహాల ప్రిన్సిపాల్ లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిపి సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా

## కలిసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్/మార్చి15(జర్నలిస్ట్ వార్త): ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన సన్ ప్రీత్ సింగ్ ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్ఆర్ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




**వరంగల్/మార్చి15(జర్నలిస్ట్ వార్త):** మార్చి 31నాటికి కచ్చా లే అవుట్ లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఎల్.ఆర్.ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. ఎల్.ఆర్.ఎస్ పై అవగాహన కల్పించేందుకు శనివారం డిసిసిబి కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానర్లు, లే అవుట్ రైటర్లు, బిల్డర్లతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొన్నారు. 26 ఆగస్టు 2020 కు ముందు కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్నవారు జిల్లాలో ఎల్.ఆర్.ఎస్ కొరకు దరఖాస్తు చేసుకువారు, అదేవిదంగా జిల్లాలోని జిడబ్ల్యూ ఎంసీ, నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల ద్వారా దరకాస్తూ చేసుకొన్నవారు ముందుకు వచ్చి డబ్బులు చెల్లించి క్రమబద్ధీకరించు కోవాలని కోరారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్లు, బి ప్లాట్ కొనుగోలు చేసిన వారికి సమాచారం అందించి,అవగాహన కల్పించి, సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. నిషేధిత స్థలం లేదా చెరువు, కుంట కింద లేకుంటే ప్లారు యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు. ఏదేని కారణం చేత ఎల్.ఆర్.ఎస్. తిరస్కరణకు గురి అయితే చెక్కించిన డబ్బుల నుంచి 10 శాతం ప్రాసెసింగ్ ఫీజు కింద మినహాయించుకొని మిగిలిన 90 శాతం డబ్బులు తిరిగి ప్లాటు యజమాని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్.ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, బిల్డర్లు, లే అవుట్ ప్లానర్లు ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి యాదయ్య, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ సిపి రవీందర్ రాడేకర్, ఆదనవు కమిషనర్ జోనా, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సబ్ రిజిస్ట్రార్, మున్సిపల్ కమిషనర్లు బిల్డర్లు లేఔట్ ప్లానర్లు, టౌన్ ప్లానింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో పల్లా వర్సెస్ భట్టి

హైదరాబాద్మార్చి15(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ శాసన సభలో శనివారం వాడీవేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు గుప్పించారు. ఎన్నికల హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేస్తూ మిగతా వాటిని గాలికి వదిలేశారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగంపైనా పల్లా పలు వ్యాఖ్యలు చేశారు. దశ, దిశ లేదంటూ గవర్నర్ ప్రసంగాన్ని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అహంకార పూరితంగా వ్యవహరిస్తూ జర్నలిస్టులపైనా కేసులు పెట్టి వేధిస్తోందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ సర్కారు దాడి చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ విద్యాసంస్థలు నడుపుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తారని ఆశించామని, ఆయన మాత్రం అర్థంపర్థంలేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ పల్లాకు హితవు పలికారు. ఉస్మానియా యూనివర్సిటీకి తొలిసారి దళిత వీసీని నియమించామని, మహిళా వర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టామని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో భాగస్వామి అయిన పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏనాడైనా మహిళా యూనివర్సిటీని సందర్శించారా అని నిలదీశారు. విద్యాశాఖపై సమీక్ష జరపడానికి సీఎం రేవంత్ రెడ్డికి సమయంలేదంటూ పల్లా చేసిన ఆరోపణలను భట్టి విక్రమార్క కొట్టిపారేశారు. విద్యాశాఖలో తమ ప్రభుత్వం భారీగా ఉద్యోగాలు కల్పించిందని చెప్పారు.

# డబ్ల్యూపీఎల్ ముంబై దే




**రెండో టైటిల్‌తో రికార్డు**
**ప్రైజ్‌మనీముంబైకి రూ. 6 కోట్లు**
**ఢిల్లీకి రూ. 3 కోట్లు**
**బౌలర్ల విజృంభణ**
**హర్మన్ కెప్టెన్ ఇన్నింగ్స్**
**ఫైనల్లో ఢిల్లీకి మళ్లీ నిరాశే**

**లో స్కోరింగ్ థ్రిల్లర్‌తో డబ్ల్యూపీఎల్‌కు అదిరే ముగింపు.. బ్యాటింగ్ పవర్‌హౌసగా పేరున్న ముంబై ఇండియన్స్ చేసిందే 149 పరుగులు.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ మినహా అంతా విఫలమయ్యారు. కానీ తమ బ్యాటర్లు రాణించలేని చోట బౌలర్లు విజృంభించారు. ఆరంభం నుంచే టపాటపా వికెట్లు పడగొడుతూ ఢిల్లీ క్యాపిటల్స్‌ను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టారు. చివర్లో మరిజానె కాప్ ఢిల్లీ విజయంపై ఆశలు రేపినా.. సివర్ బ్రంట్ దెబ్బ తీయడం మలుపు తిప్పింది. దీంతో రెండోసారి ముంబై టైటిల్‌తో మురిసిపోగా.. అటు సువర్ణావకాశాన్ని చేజార్చుకున్న ఢిల్లీకి వరుసగా మూడోసారి ఫైనల్ ఫోబియా వదల్లేదు.**

ముంబై: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ముంబై ఇండియన్స్ చరిత్ర సృష్టించింది. జరిగిన మూడు సీజన్లలో ఏకంగా రెండో టైటిల్‌తో అదరగొట్టింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 66) ఒంటరి పోరాటానికి బౌలర్ల నుంచి గట్టి మద్దతు లభించింది. దీంతో శనివారం జరిగిన ఫైనల్లో ఢిల్లీ జట్టు స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక 8 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ప్రతీ సీజన్‌లోనూ ఢిల్లీ టేబుల్ టాపర్‌గా నిలిచి నేరుగా ఫైనల్‌కు వెళ్లినా.. అన్నిసార్లూ రన్నర్‌పగానే నిలవడం గమనార్హం. ముందుగా ముంబై 20 ఓవర్లలో 7 వికెట్లకు 149 పరుగులు చేసింది. హర్మన్‌ప్రీత్ (66), సివర్ బ్రంట్ (30) మాత్రమే రాణించారు. కాప్, జొనాసెన్, శ్రీచరణిలకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్లకు 141 పరుగులు చేసి ఓడింది. కాప్ (40), జెమీమా (30), నికీ ప్రసాద్ (25 నాటౌట్) పోరాటం సరిపోలేదు. సివర్‌కు 3, అమేలియా కెర్‌కు 2 వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా హర్మన్‌ప్రీత్ నిలిచింది.

ఒత్తిడికి చిత్తు: 150 పరుగుల స్వల్ప ఛేదనలో ఢిల్లీ ఘోరంగా తడబడింది. బ్యాటింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై కాస్త కుదురుకుంటే చాలనే ఆలోచన లేకుండా పేలవ షాట్లతో వికెట్లను సమర్పించుకుంది. కాప్, జెమీమా పోరాటం ఏమాత్రం సరిపోలేదు. పవర్‌ప్లేలో ముంబైకన్నా మెరుగ్గానే ఆడి 37/2 స్కోరుతో నిలిచినప్పటికీ.. ఆరంభం నుంచి వరుస విరామాల్లో వికెట్లు కోల్పోవడం ఒత్తిడిలో పడేసింది. ఓపెనర్లు లానింగ్ (13), షఫాలీ (4).. 17 పరుగులకే పెవిలియన్ చేరారు. కాస్త బ్యాట్ ఝుళిపిస్తున్న జెమీమా 11వ ఓవర్‌లో వెనుదిరగడంతో డీసీ 66/5 స్కోరుతో ఇక కష్టమే అనిపించింది. అయితే చివర్లో కాప్ జట్టును విజయతీరాలకు చేర్చే ప్రయత్నం చేసింది. 16వ ఓవర్‌లో 4,6,4తో 17 రన్స్ రాబట్టి ముంబై శిబిరంలో గుబులు రేపింది. ఇక గెలుపునకు 27 పరుగులు కావాల్సిన వేళ కాప్‌ను సివర్ అవుట్ చేయడం మ్యాచ్ పూర్తిగా ముంబై వైపు మళ్లింది. నికీ ప్రసాద్ కాస్త బ్యాట్ ఝుళిపించగా.. ఆఖరి ఓవర్‌లో 14 రన్స్ అవసరమయ్యాయి. అయితే సివర్ ఐదు పరుగులే ఇచ్చి ముంబైని సంబరాల్లో ముంచింది.



## హర్మన్ పోరాటం:

28/2.. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై తొలి 8 ఓవర్లలో చేసిన పరుగులివి. పేసర్ మరిజానె కాప్ ధాటికి ఓపెనర్లు హేలీ మాథ్యూస్ (3), యాస్తిక భాటియా (8) ఐదు ఓవర్లలోపే వెనుదిరిగారు. అయితే, పేలవంగా ఆరంభమైన వీరి ఇన్నింగ్స్ గౌరవప్రదమైన స్కోరు సాధించడానికి కెప్టెన్ హర్మన్ దూకుడే కారణం. హర్మన్‌కు సివర్ నుంచి కాస్త తోడ్పాటు లభించింది. ఆరంభంలో మాత్రం బౌలర్ల కట్టడితో హర్మన్, సివర్ పరుగుల కోసం చెమటోడ్చారు. దీంతో తమ డబ్ల్యూపీఎల్ కెరీర్‌లోనే రెండో నెమ్మదైన పవర్‌ప్లే (20)ను ముంబై నమోదు చేసుకుంది. కానీ ఓపిగ్గా అదను కోసం చూసిన ఈ జోడీ మధ్య ఓవర్లను తమకు అనుకూలంగా మార్చుకుంది. తొమ్మిదో ఓవర్‌లో సివర్ రెండు ఫోర్లతో స్కోరులో కాస్త కదలిక తెచ్చింది. ఇక పదో ఓవర్‌లో హర్మన్ 6,4తో పాటు తర్వాతి ఓవర్‌లో ఆమె హ్యాట్రిక్ ఫోర్లతో స్కోరుబోర్డు ఉరకలెత్తింది. తానే ఎక్కువగా స్ట్రయిక్ తీసుకుని ఎదురుదాడికి దిగిన కెప్టెన్ 33 బంతుల్లోనే అర్ధసెంచరీని పూర్తి చేసింది. మరో ఎండ్‌లో భారీ షాట్లు ఆడలేకపోయిన సివర్‌ను 15వ ఓవర్‌లో స్పిన్నర్ శ్రీచరణి అవుట్ చేసింది. దీంతో రెండో వికెట్‌కు 89 పరుగుల భారీ భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత ఒక్కసారిగా ముంబై ఇన్నింగ్స్ కూడా తడబడింది. 16వ ఓవర్‌లో అమేలియా కెర్ (2), సజన (0)లను పేసర్ జొనాసెన్ అవుట్ చేయడంతో ఢిల్లీదే పైచేయి అయ్యింది. అటు ఒత్తిడి పెరిగిన హర్మన్ భారీ షాట్‌కు యత్నించి సదర్లాండ్‌కు చిక్కింది. ఆఖరి ఓవర్‌లో 12 రన్స్ సాధించిన ముంబై ప్రత్యర్థికి 150 పరుగుల టార్గెట్‌ను విధించింది.




## స్కోరుబోర్డు

ముంబై: యాస్తిక (సి) జెమీమా (బి) కాప్ 8బీ హేలీ మాథ్యూస్ (బి) కాప్ 3బీ సివర్ (సి) మిన్ను (బి) శ్రీచరణి 30బీ హర్మన్ (సి) కాప్ (బి) సదర్లాండ్ 66బీ కెర్ (సి) షఫాలి (బి) జొనాసెన్ 2బీ సజన (ఎల్బీ) జొనాసెన్ 0బీ కమలిని (స్టంప్) సారా (బి) శ్రీచరణి 10బీ అమన్‌జోత్ (నాటౌట్) 14బీ సంస్కృతి (నాటౌట్) 8బీ ఎక్స్‌ట్రాలు: 8బీ మొత్తం: 20 ఓవర్లలో 149/7. వికెట్ల పతనం: 1-5, 2-14, 3-103, 4-112, 5-112, 6-118, 7-132. బౌలింగ్: కాప్ 4-0-11-2బీ శిఖా పాండే 4-0-29-0బీ సదర్లాండ్ 4-0-29-1బీ జొనాసెన్ 3-0-26-2బీ శ్రీచరణి 4-0-43-2బీ మిన్ను 1-0-10-0.

ఢిల్లీ: లానింగ్ (బి) సివర్ 13బీ షఫాలీ (ఎల్బీ) షబ్నిం 4బీ జొనాసెన్ (సి) యాస్తిక (బి) కెర్ 13బీ జెమీమా (సి అండ్ బి) కెర్ 30బీ సదర్లాండ్ (స్టంప్) యాస్తిక (బి) సైకా 2బీ కాప్ (సి) మాథ్యూస్ (బి) సివర్ 40బీ సారా (రనౌట్) 5బీ నికీ (నాటౌట్) 25బీ శిఖా (బి) సివర్ 0బీ మిన్ను (సి) సజన (బి) మాథ్యూస్ 4బీ శ్రీచరణి (నాటౌట్) 3బీ ఎక్స్‌ట్రాలు: 2బీ మొత్తం: 20 ఓవర్లలో 141/9. వికెట్ల పతనం: 1-15, 2-17, 3-37, 4-44, 5-66, 6-83, 7-123, 8-123. 9-128. బౌలింగ్: షబ్నిం 4-0-15-1బీ సివర్ బ్రంట్ 4-0-30-3బీ మాథ్యూస్ 4-0-37-1బీ కెర్ 4-0-25-2బీ సైకా 4-0-33-1.

# నితీశ్‌కు లైన్‌క్లియర్

బెంగళూరు: ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు శుభవార్త. ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ గాయం నుంచి పూర్తిగా కోలుకున్నాడు. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ సందర్భంగా నితీశ్ పక్కటెముకలనొప్పికి గురైన సంగతి తెలిసిందే. అయితే, నితీశ్ తాజాగా జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) నుంచి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందినట్టు సమాచారం. యోయో టెస్టు కూడా అతను పాస్ అయ్యాడట. దీంతో ఐపీఎల్‌లో ఆడేందుకు నితీశ్‌కు మార్గం సుగమమైంది. ఈ ఆంధ్ర క్రికెటర్ త్వరలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో చేరనున్నాడు.



# రోహిత్ శర్మకు ప్రమోషన్..!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రమోషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత జట్టును విజేతగా నిలబెట్టడంతో ఇంకొన్నాళ్లు రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయానంతరం రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతాడని జోరుగా ప్రచారం జరిగింది. కానీ ఈ ఊహాగానాలకు రోహిత్ శర్మ చెక్ పెట్టాడు. తాను వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడం లేదని, వదంతులు వ్యాప్తి చేయవద్దని కోరాడు. కానీ ఎప్పటి వరకు జట్టులో కొనసాగుతాననే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. 2027 వన్డే ప్రపంచకప్ ఆడి రిటైర్మెంట్ తీసుకోవాలనే యోచనలో రోహిత్ శర్మ ఉన్నట్లు వార్తలు వచ్చాయి.మరోవైపు గతేడాది ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో దారుణంగా విఫలమైన రోహిత్ శర్మ.. ఆఖరి టెస్ట్ తుది జట్టు నుంచి స్వయంగా తప్పుకున్నాడు. దాంతో రోహిత్ టెస్ట్ కెరీర్ ముగిసిందని, ఇంగ్లండ్ పర్యటనకు అతను దూరంగా ఉంటాడని కూడా ప్రచారం జరిగింది. జస్‌ప్రీత్ బుమ్రానే టీమిండియా టెస్ట్ టీమ్ నడిపిస్తాడని అంతా భావించారు. కానీ ఛాంపియన్స్ ట్రోఫీ విజయం నేపథ్యంలో రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు ఓ జాతీయ మీడియా పేర్కొంది. బుమ్రా ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతుండటం కూడా ఇందుకు కారణంగా తెలుస్తోంది. అంతేకాకుండా ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో రోహిత్ శర్మ మెరుగ్గా రాణించాడు. దాంతో ఇంకొన్నాళ్లు రోహిత్ శర్మనే టెస్ట్ కెప్టెన్‌గా కొనసాగించాలని సెలెక్టర్లు నిర్ణయించారట. మరోవైపు 2027 వరకు ఫిట్‌గా ఉండేందుకు రోహిత్ శర్మ ఒక ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. టీమిండియా అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ సాయంతో రోహిత్.. ఫిట్‌నెస్, బ్యాటింగ్‌పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాడట. 'రోహిత్ ప్రణాళికలో నాయర్ పాత్ర చాలా కీలకం. అతనికి తెలివైన కోచ్‌గా మంచి పేరు ఉంది. అభిషేక్ నాయర్‌కు లెటెస్ట్ బ్యాటింగ్ టెక్నిక్, స్టైల్ బాగా తెలుసు. కేఎల్ రాహుల్ సహా భారత జట్టులో చాలా మంది ఆటగాళ్లు అతని సహకారం తీసుకున్నారు.'అని రోహిత్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే.



# ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు దారుణంగా విఫలం

## క్వార్టర్స్‌లోనే ఇంటి ముఖం పట్టిన లక్ష్య సేన్



భారత బ్యాడ్మింటన్ ఆటగాళ్ల వైఫల్యం కొనసాగుతోంది. ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు దారుణంగా విఫలమయ్యారు. మరోసారి టైటిల్ లేకుండానే ముగించారు. ప్రిక్వార్టర్స్‌లో వరల్డ్ నెంబర్ 2ను ఓడించి ఆశలు రేకెత్తించిన లక్ష్యసేన్.. క్వార్టర్స్‌లోనే ఇంటి ముఖం పట్టాడు. ఏకపక్షంగా సాగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో వరల్డ్ నెంబర్ 15 ర్యాంకర్ అయిన లక్ష్యసేన్ 10-21, 16-21 తేడాతో వరల్డ్ నెంబర్ 6.. లి షి ఫెంగ్(చైనా) చేతిలో ఓడిపోయాడు. ఫెంగ్‌పై గెలుపోటముల్లో 7-3తో మెరుగైన రికార్డ్ కలిగిన లక్ష్య సేన్ ఈ సారి అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు. కేవలం 17 నిమిషాల్లో తొలి గేమ్ విజయం సాధించిన ఫెంగ్.. రెండో గేమ్‌లోనూ జోరు కొనసాగించాడు. లక్ష్య పుంజుకున్నప్పటికీ చైనా ప్లేయర్ ఏ అవకాశం ఇవ్వలేదు. 37 షాట్‌ల సుదీర్ఘ ర్యాలీని గెలిచి లక్ష్య ఒక దశలో 10-8తో లీడింగ్‌లో నిలిచాడు. అయితే 14-14తో లక్ష్యసేన్‌ను సమం చేసిన చైనా ప్లేయర్ అదే జోరు కొనసాగించి మ్యాచ్‌ను త్వరగా ముగించాడు.గతేడాది మహిళల డబుల్స్‌లో సెమీఫైనల్ చేరి సంచలనం సృష్టించిన పుల్లెల గాయత్రి, ట్రీసా జాలీ జోడీ.. ఈ సారి క్వార్టర్స్‌లోనే వెనుదిరిగింది. గాయత్రి, ట్రీసా జోడీ 14-21, 10-21 తేడాతో రెండో సీడ్ షెంగ్సూ, టాన్ నింగ్(చైనా) చేతిలో ఓటమిపాలైంది. చైనా షట్లర్ల జోరు ముందు భారత జోడీ తేలిపోయింది. వరుస గేమ్‌ల్లో గెలిచిన చైనా జోడీ సెమీస్‌కు దూసుకెళ్లింది. ఈ టోర్నీలో వెటరన్ షట్లర్ పీవీ సింధు తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది. 16వ ర్యాంకర్ అయిన సింధు 21-19, 13-21, 13-21తో కిమ్ గ వున్ (కొరియా) చేతిలో ఓటమిపాలైంది.

# అరువు గొంతు కాదు అసలు గొంతే!



ముంబై బ్యూటీ పూజాహెగ్డే మళ్లీ బౌన్స్ బ్యాక్ అయ్యే పనిలో ఉన్న సంగతి తెలిసిందే. సౌత్ లో మళ్లీ అవకాశాలతో బిజీ అవుతోంది. కోలీవుడ్ , టాలీవుడ్ లో అవకాశాలు అందుకుంటోంది. ప్రస్తుతం సూర్యతో రెట్రో, విజయ్ 69వ చిత్రం జన నాయగన్‌కాంచన-4లో నటిస్తోంది. అలాగూ కూలీ చిత్రంలో ఐటం భామగాను అలరించబోతుంది. ఇవన్నీ సక్సెస్ అయితే పూజాహెగ్డేకి తిరుగుండదు. మళ్లీ మునుపటిలా బిజీ అయిపోతుంది. సక్సెస్ కోసం అమ్మడు చేతిలో ఉన్న ఏ ఒక్క అవకాశం వదులు కోవడం లేదు. నిరంతర శ్రమ జీవిగా మారుతుంది. ఇంత వరకూ డబ్బింగ్ విషయంలో ఇతర ఆర్టిస్టులపై ఆధారపడిన అమ్మడు తొలిసారి సొంత గాత్రం వినిపించడానికి రెడీ అవుతోంది. రెట్రో సినిమా కోసం తానే స్వయంగా డబ్బింగ్ చెబుతుందిట. దీనిలో భాగంగా అమ్మడు ట్రైనర్ సమక్షంలో తమిళ్ నేర్చుకుంటుంది. ఇతర సినిమా షూటింగ్ లలో పాల్గొంటూనే ఖాళీ సమయంలో తమిళ్ ప్రాక్టీస్ పై దృష్టి పెడుతుంది. ట్రైనింగ్ సహా భాషపై పట్టు రాగానే పూజాహెగ్డే డబ్బింగ్ పనులు మొదలు పెడుతుందని సమాచారం. రెట్రో కి డబ్బింగ్ సెట్ అయితే గనుక లైన్ లో ఉన్న మిగతా చిత్రాలకు తానే డబ్బింగ్ చెప్పే అవకా శాలున్నాయి. డబ్బింగ్ చెప్పడం పై పూజాహెగ్డే సంతోషాన్ని వ్యక్తం చేసింది. తమిళ్ లోనే కాకుండా ఇతర భాషల చిత్రాల్లో కూడా తానే స్వయంగా డబ్బింగ్ చెబుతానని తెలిపింది. కీర్తి సురేష్, రష్మికా మందన్నా లాంటి వారు సొంతంగా డబ్బింగ్ చెప్పుకోవడం ప్రొఫెషనల్ గా వాళ్లకు ఎంతో కలిసొచ్చింది. వాళ్ల పాత్రలకు వాళ్లే డబ్బింగ్ చెప్పడంతో తెరపై పాత్రలు పండటానికి ఎంతో ఆస్కారం ఉంటుంది. ఆ విషయంలో పూజాహెగ్డే కాస్త ఆలస్యం చేసింది.




## నిర్మాతగా మారిన సమంత.. తొలి సినిమా విడుదలకు రెడీ

ప్రముఖ కథానాయిక సమంత గత కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. ప్రస్తుతం నటిస్తున్న సినిమాలేవీ సెట్స్ మీద లేవు. తెలుగులో విజయ్ దేవరకొండతో కలిసి నటించిన 'ఖుషీ' తరువాత ఆమె మరో చిత్రం అంగీకరించలేదు. ప్రస్తుతం ఈ కథానాయిక తన ఆరోగ్యంపైనే దృష్టి పెట్టింది. త్వరలోనే పూర్తి ఫిట్‌నెస్‌తో కొత్త ప్రాజెక్టులు అంగీకరించనుందని సమాచారం. ఇదిలా ఉండగా సమంత నిర్మాతగా మారి సినిమాలు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. తన సొంత నిర్మాణ సంస్థ ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ నిర్మాణంలో తొలి ప్రాజెక్ట్‌గా 'శుభం' పేరుతో ఓ తెలుగు చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో ఆమె పూర్తి స్థాయి నిర్మాతగా అడుగుపెడుతున్నారు. వసంత్ మరిగంటి అందించిన కథతో సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పూర్తి వినోదాత్మకంగా ఉండటంతో పాటు ఈ చిత్రంలో పలు థ్రిల్లింగ్ అంశాలు కూడా ఉన్నాయని యూనిట్ చెబుతోంది. సి.మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్,శ్రావణిలు ఈ చిత్రంలో ముఖ్య పాత్రలో కనిపిస్తారు.
త్వరలోనే ఈ చిత్రం థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా మృదుల్ సుజిత్‌సేన్, ప్రొడక్షన్ డిజైనర్‌గా రామ్‌చరణ్ తేజ్, ఎడిటర్‌గా ధర్మేంద్ర కాకర్లాడ్‌లు వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే తెలుస్తాయి.


# 'కోర్ట్' సినిమా బ్యూటీ .. కాకినాడ శ్రీదేవి హాట్ టాపిక్!

కాకినాడ శ్రీదేవి .. 'కోర్ట్' సినిమా చూసినవారికి ఈ బ్యూటీని కొత్తగా పరిచయం చేయవలసిన అవసరం లేదు. ఈ సినిమాకి సంబంధించిన ఇంటర్వ్యూలలో .. ఈవెంట్స్ లో ఈ అమ్మాయిని చూశారు గానీ పెద్దగా పట్టించుకోలేదు. గ్లామరస్ గా కనిపించలేదు గానీ, ఏదో ప్రత్యేకమైన ఆకర్షణ మాత్రం ఉందని అనుకున్నారు. అయితే నిన్న విడుదలైన ఈ సినిమాకి వెళ్లినవాళ్లు ఈ అమ్మాయికి అభిమానులు కాకుండా బయటకి రాలేకపోయారు. అందుకు కారణం ఆ అమ్మాయి సహజమైన నటన అనే చెప్పాలి. శ్రీదేవి ఇంతకుముందు ఒకటి రెండు సినిమాలలో చిన్న చిన్న వేషాలు వేసిందట .. ఈ విషయాన్ని ఇంటర్వ్యూలలో తనే చెప్పింది. కాకపోతే ఆ సినిమాలను ఇప్పుడు చూస్తేనే తప్ప మనం గుర్తుపట్టలేం. కాకినాడలో ఇంటర్ చదువుకుంటూ .. రీల్స్ చేసుకుంటూ వెళుతున్న ఈ అమ్మాయికి ఈ సినిమా నుంచి ఛాన్స్ వెళ్లింది. అయితే వచ్చిన అవకాశాన్ని ఈ బ్యూటీ వదులుకోలేదు. 'జాబిల్లి'గా తన పాత్రలో గొప్పగా నటించింది. ఎంతో అనుభవం ఉన్న ఆర్టిస్ట్ ల కళ్లతోనే హావభావాలను పలికించింది. చందు కాల్ చేసినప్పుడు బ్యాగులో ఫోన్ లిఫ్ట్ చేస్తూ దొరికిపోయే సీన్ లో .. తాను ఏ తప్పూ చేయలేదని తల్లిని హత్తుకునే సీన్లో .. కోర్టులో చందును చూసి ఉద్వేగానికి లోనయ్యే సన్నివేశంలో .. క్లైమాక్స్ సీన్ లోను ఆ అమ్మాయి నటనను మరచిపోలేము. ముఖ్యంగా ఓ పెళ్లికి వెళ్లినప్పుడు, మేడపైకి రమ్మని చందుకు కళ్లతో చేసే 'సైగ' ఒక్కటి సరిపోతుంది .. ఆమె మంచి ఆర్టిస్ అవుతుందని చెప్పడానికి.
సాధారణంగా మలయాళ సినిమాలలో ఇలాంటి ఒక నటనను మనం చూస్తూ ఉంటాము. హీరోయిన్ గా తొలి సినిమాలోనే అలాంటి నటనను ప్రదర్శించడం తన టాలెంటుకు నిదర్శనం. కథ .. స్క్రీన్ ప్లే .. సంగీతం పరంగా 'కోర్ట్' మెప్పించిందనడంలో ఎలాంటి సందేహం లేదు. శివాజీ .. ప్రియదర్శి .. తరువాత ఎక్కువ మార్కులు శ్రీదేవికే దక్కుతాయి. తనే ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణ. కాకినాడ అమ్మాయి ఇంత గొప్పగా చేసిందా అని చెప్పుకుంటున్నారు. అంజలి .. స్వాతి .. ఆనంది వంటి తెలుగు హీరోయిన్స్ తరువాత, ఆ స్థాయిలో శ్రీదేవి జెండా ఎగరేస్తుందేమో చూడాలి.



## 'రాబిన్‌హుడ్' నుంచి డేవిడ్ వార్నర్ ఫస్ట్ లుక్ విడుదల!

టాలీవుడ్ యువ నటుడు నితిన్, వెంకీ కుడుముల కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. 'భీష్మ' సినిమా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ మూవీ వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా మార్చి 28న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. అయితే, ఈ మూవీలో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన ఫస్ట్‌లుక్‌ను నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేసింది. "బౌండరీ నుంచి బాక్సాఫీస్‌కు వస్తున్న వార్నర్‌కు భారత సినిమాకు స్వాగతం" అంటూ వార్నర్ ప్రత్యేక పోస్టర్‌ను పంచుకుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నితిన్ సరసన శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.




## నితిన్ కోసమే చేశా..



గుత్తా జ్వాల

బ్యాడ్మింటన్ లో స్టార్ క్రీడాకారిణిగా రాణించిన గుత్తా జ్వాలా హీరో నితిన్ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ లో కనిపించిన విషయం తెలిసిందే. గుండెజారి గల్లంతయ్యిందే సినిమాలోని ఈ స్పెషల్ సాంగ్ తాను చేయడానికి కారణం హీరో నితన్ అని గుత్తా జ్వాలా చెప్పుకొచ్చారు. తాజాగా ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గుత్తా జ్వాలా ఈ విషయాన్ని వెల్లడించారు. నితిన్ కోసం, ఆయన పట్టుబట్టడం వల్లే ఆ సాంగ్ చేశానని తెలిపారు. బ్యాడ్మింటన్ లో రాణిస్తుండగా, ఆ తర్వాత కూడా తనకు సినిమా అవకాశాలు వచ్చాయని చెప్పారు. అయితే, తనకు సినిమాలపై ఆసక్తిలేదని సున్నితంగా తిరస్కరించానని వివరించారు.సినిమా ఇండస్ట్రీలో తనకు చాలామంది స్నేహితులు ఉన్నారని, వారిని చూస్తే సినిమా రంగంలో ఎలా ఉండాలో తెలుస్తుందని గుత్తా జ్వాలా వివరించారు. సినిమాల్లో రాణించాలంటే సిగ్గు పడకూడదని, అది తనవల్ల కాదని చెప్పారు. ఎప్పుడో చేసిన సాంగ్ షూటింగ్ గురించి ఇప్పుడు మాట్లాడినా ఏదోలా అనిపిస్తుందని అన్నారు. చాలా విషయాల్లో సర్దుకుపోవాల్సి వస్తుందని వివరించారు. తన మనస్తత్వానికి అది సరిపడదని తెలిపారు. బ్యాడ్మింటన్ లో పది గంటలు ప్రాక్టీస్ చేస్తే తర్వాత విశ్రాంతి తీసుకునే వీలుంటుందని, సినిమాల్లో అయితే 24 గంటలూ ఏదో ఒక పని ఉంటుందని గుత్తా జ్వాలా చెప్పుకొచ్చారు.

## 'కన్నప్ప'ను నడిపించింది కచ్చితంగా శివలీలనే : మంచు విష్ణు

మంచు విష్ణు కథానాయకుడిగా 'కన్నప్ప' సినిమా రూపొందుతోంది. ఏప్రిల్ 25వ తేదీన ఈ సినిమాను భారీస్థాయిలో విడుదల చేయనున్నారు. తాజాగా 'గ్రేట్ ఆంధ్ర'కి మంచు విష్ణు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ సినిమాను గురించి అనేక విషయాలను ప్రస్తావించారు. "ఈ సినిమా కోసం తనికెళ్ల భరణి గారు కథను ఇచ్చారు. చాలా కాలంగా ఈ ప్రాజెక్టుపై పనిచేస్తూ వచ్చాము. సీనియర్ రైటర్స్ అభిప్రాయాలను, సూచనలను తీసుకున్నాము" అని అన్నారు. "ఈ సినిమా పరిధి పెరుగుతూ వెళ్లడం వలన నా ఒక్కడి బలం సరిపోదని అనిపించింది. అందువల్లనే అక్షయ్ కుమార్, మోహన్ లాల్, ప్రభాస్ గారి లాంటి వారిని తీసుకోవడం జరిగింది. అందరూ కూడా నాన్నగారి పట్ల గల గౌరవంతోనే ఈ సినిమాను చేశారు. ప్రభాస్ గారు శివుడిగా కనిపిస్తారనే అంతా అనుకున్నారు. కానీ ప్రభాస్ గారు చేసిన పాత్ర ఆయన ఎంచుకున్నదే" అని చెప్పారు. "ఈ సినిమాలో మోహన్ లాల్ పాత్ర చూసి అంతా షాక్ అవుతారు. అంతగా ఆ ఎపిసోడ్ హైలైట్ గా నిలుస్తుంది. నేను పాన్ ఇండియా సినిమా చేయాలి... భారీ వసూళ్లు రాబట్టాలి అనే ఆలోచనతో ఈ సినిమా చేయలేదు. 'కన్నప్ప' కథ పట్ల ప్రేమతో చేశాను. ఈ సినిమా కోసం ఇంతమంది అతిరథమహారథులు పని చేయడం చూస్తే, ఇది కచ్చితంగా శివలీలనే అనిపించింది. ఆయన అనుగ్రహంతోనే ఈ సినిమాను ఇంత బాగా తీయగలిగాము" అని అన్నారు.

